PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 140 | విజయవాడ, బుధవారం 21 డిసెంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : రూ. 5. 50

Vol No | Vijayawada, Wednesday 21 December 2022 | Rs

నేడు 5,18,740 ట్యాబ్‌ల పంపిణీ

- బాపట్లలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి జగన్

● లోపలి పేజీలో.. ●

థాంక్యూ.. ఛాంపియన్స్..

● లోపలి పేజీలో.. ●

జాతీయ రహదారి రక్తసిక్తం

పని చేస్తున్న కార్మికులపై దూసుకెళ్లిన లారీ

నలుగురు దుర్మరణం

చెల్లాచెదురుగా పడివున్న మృతదేహాలు

ప్రజాశక్తి- కందుకూరు (నెల్లూరు జిల్లా)

జాతీయ రహదారిపై ప్యాచ్ వర్కులు చేస్తున్న కార్మికులను వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో, నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం మోచర్ల వద్ద జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయ రహదారిపై అక్కడక్కడా గుంతలు పడ్డాయి. వాటిని పూడ్చే పనులను జాతీయ రహదారి అధికారులు చేపట్టారు. దీనిభాగంగా కార్మికులు ఈ గుంటల్లో తారు వేసుకుంటూ వెళ్తున్నారు. ఒంగోలు వైపు నుంచి కావలి వైపునకు వెళుతున్న లారీ వారిని ఢీ కొట్టింది. దీంతో, తారు వేస్తున్న కార్మికులు ఉలవపాడు మండలం చాగొల్లుకు చెందిన మెండ సాయిచంద్ (28), ఓరుగంటి సుబ్బానాయుడు (42), మన్నేటికోటకు చెందిన కోళ్ల గుంట మాధవరావు (28), జాతీయ రహదారి లారీ డ్రైవరు సింగరాయకొండకు చెందిన ఎస్‌కె ఖాసీం (50) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో కార్మికుడు పొడమేకల రవీంద్రకు తీవ్రగాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని గుడ్లూరు పోలీసులు, జాతీయ రహదారి అధికారులు, అటుగా వెళ్తున్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుని కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

'మానవహక్కుల' దుర్వినియోగం

కేంద్రం తీరుపై ప్రతిపక్షం ఆగ్రహం • దద్దరిల్లిన పార్లమెంటు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సి)నుకేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని పేర్కొంటూ ప్రతిపక్షాలు పార్లమెంటును మంగళవారం స్తంభింపచేశాయి. ప్రతిపక్షాలను, రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి వివిధ రాజ్యాంగ బద్ధ సంస్థలను ఉపయోగించుకుంటున్న తీరులోనే ఎన్‌హెచ్‌ఆర్‌సిను సైతం కేంద్ర ప్రభుత్వం వాడుకుంటున్న తీరును ఉభయసభల్లోనూ ప్రతిపక్షాలు ప్రస్తావించాయి. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సభ్యులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సిని దుర్వినియోగం చేస్తున్న తీరుపై చర్చకు అనుమతించాలని డిమాండ్ చేశారు. దీంతో లోక్‌సభ అరగంటసేపు వాయిదా పడింది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాజ్యసభ నుండి విపక్షాలు వాకౌట్ చేశాయి. మంగళవారం ఉదయం లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. రాజ్యసభలో ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా ఈ అంశంపై నోటీసులు ఇచ్చారు. అయితే చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ నోటీసులను అనుమతించలేదు. దీనిని ప్రతిపక్షాలు తీవ్రంగా నిరసించాయి. బీహార్, పశ్చిమ బెంగాలతో సహా ఇతర ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ఏ చిన్న ఘటన జరిగినా ఆఘమేఘాలపై స్పందిస్తూ బృందాలను పంపుతున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక వంటి బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎంత పెద్ద ఘటనలు జరిగినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించాయి. దీనిపై తక్షణం

రాజ్యసభలో మాట్లాడుతున్న మల్లికార్జున్ ఖర్గే

చర్చించాలని డిమాండ్ చేశాయి. అయినా చైర్మన్ అంగీకరించకపోవడంతో సభ నుండి వాకౌట్ చేశాయి. లోక్‌సభలో ఆర్‌జెడి పక్షనేత రాజీవ్ రంజన్ సింగ్ లేవనెత్తారు. గుజరాత్‌లోని దాదాపు 150 మంది చనిపోయినా ఎన్‌హెచ్‌ఆర్‌సి అక్కడికి బృందాన్ని పంపలేదని, కానీ బీహార్‌కు మాత్రం పంపిందని విమర్శించారు. ఇది పూర్తిగా ఎన్‌హెచ్‌ఆర్‌సిని దుర్వినియోగం చేయడమేనని అన్నారు. ప్రభుత్వ తీరుకు విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో లోక్‌సభను అరగంటపాటు వాయిదా వేశారు.

ఖర్గే వ్యాఖ్యలపై వాగ్వాదం

సోమవారం రాజస్థాన్‌లో కాంగ్రెస్ ర్యాలీలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ దేశం కోసం కాంగ్రెస్ నాయకులుఏ అత్యున్నత త్యాగాలు చేశారని, బిజెపి కుక్కను కూడా కోల్పోలేదంటూ చేసిన వ్యాఖ్యలపై ఉభయ సభల్లోనూ వాగ్వాదం చోటుచేసుకుంది. బిజెపి ఎంపిలు ఖర్గే వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. లోక్‌సభ ప్రారంభమైన వెంటనే అధికార బిజెపి ఎంపిలు ఖర్గే చేసిన వ్యాఖ్యల అంశాన్ని లేవనెత్తడానికి ప్రయత్నించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు కూడా నిరసన ప్రారంభించారు. సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఏడు నిమిషాలకే సభను అరగంట పాటు వాయిదా వేశారు. రాజ్యసభలో సభా నాయకుడు పియూష్ గోయల్, ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మల్లికార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలని గోయల్ డిమాండ్ చేశారు. దానికి ఖర్గే స్పందిస్తూ క్షమాపణలు చెప్పేదే లేదని, పార్లమెంటు బయట చేసిన వ్యాఖ్యలపై సభలో చర్చ జరపడం అనవసరమని అన్నారు.

శుక్రవారంతో ముగింపు...?

ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు షెడ్యూల్ కంటే వారం ముందుగా డిసెంబర్ 23 (శుక్రవారం)తో ముగిసే అవకాశాలున్నాయని తెలిసింది. ఉన్నాయి. లోక్‌సభ, రాజ్యసభ రెండింటి షెడ్యూల్‌ను నిర్వహించే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలోని బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో మంగళవారం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

పార్లమెంటరీ కమిటీకి 'మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ 'బిల్లు

బహుళ-రాష్ట్ర సహకార సంఘాలపై చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన బిల్లు మంగళవారం పార్లమెంటు సంయుక్త కమిటీకి పంపారు. హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా మాట్లాడుతూ 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులు ఈ పార్లమెంటరీ జాయింట్ కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు. ఈ బిల్లును లోక్‌సభలో డిసెంబర్ 7న ప్రవేశపెట్టారు. దీనిని సమీక్ష కోసం స్టాండింగ్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

సామాన్యులను దోచుకోవడంతోనే ద్రవ్యోల్బణం

- రాష్ట్రాల హక్కులు కాలరాస్తున్నారు
- ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు చేయటం లేదు
- రాజ్యసభలో సిపిఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్

● లోపలి పేజీలో.. ●

'అదాని ప్రదేశ్'గా మారుస్తున్నారు

- కార్మికుల హక్కులు కాలరాస్తే సహించం : సిహెచ్ నర్సింగరావు
- 'అనంత'లో ప్రారంభమైన ఎపి మున్సిపల్ వర్కర్స్ మహాసభ
- మొదటి రోజు భారీ ప్రదర్శన, బహిరంగ సభ

ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి కలసి ఆంధ్రప్రదేశ్‌ను 'అదాని ప్రదేశ్'గా మారుస్తున్నారని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు విమర్శించారు. బ్రిటీష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కూడా ఈ ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతామన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభ అనంతపురం నగరంలో మంగళవారం ప్రారంభమైంది. మొదటి రోజు మహా ప్రదర్శన, బహిరంగ సభ జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు అధ్యక్షతన నగర పాలక సంస్థ కార్యాలయం కూడలి వద్ద జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి నెత్తిన నీళ్ల జల్లుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వారి సమస్యల పరిష్కారానికి మాత్రం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేవీ లేవని తెలిపారు. సమానపనికి సమాన వేతనం ఇస్తామని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన వైసిపి ఈ హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను, భూములను అదానికీ కారు చౌకగా కట్టబెడుతున్నాయన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పోక్సో, ఆదానీలకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతున్నారని గుర్తు చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో

నేడు సచివాలయ సంఘ ఎన్నికలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సచివాలయ ఉద్యోగుల సంఘానికి నేడు (బుధవారం) ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర సచివాలయంలోని 1,225 మంది ఉద్యోగులు ఈ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులందరికీ అత్యంత దగ్గరగా వుండే సంఘం కావడంతో ఈ ఎన్నికలు ప్రాధాన్యత నంతరించుకున్నాయి. ఏ ప్యానల్ నెగ్గుతుందన్నది ఉద్యోగవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డి ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటికీ ఈ సారి ఆ పరిస్థితి లేదు. రామకృష్ణ నేతృత్వంలో మరో ప్యానల్ గట్టిపోటీ ఇస్తోంది. ఇప్పటికే రెండు ప్యానళ్లు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. పిఆర్‌సి, సిపిఎస్ అంశాలు ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా ఉన్నాయి. వీటి సాధన కోసం ఎవరు ఏం చేశారన్న అంశాన్ని ఉద్యోగులు ప్రధానంగా మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల జరిగిన సెక్షన్ ఆఫీసర్ల ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డి ప్యానల్ ఓటమి పాలైంది. దీంతో సచివాలయ ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తి కరంగా మారింది.

ఆందోళన చేస్తున్న రైతులు

మద్యం ఫ్యాక్టరీ వద్దు

- పంజాబ్‌లో రైతుల ఆందోళన
- పోలీసుల లాఠీచార్జి, పలువురు అరెస్టు

ఫిరోజ్‌పూర్ : పంజాబ్‌లో మద్యం ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన రైతులు, గ్రామస్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన వారిని దొరికినట్టు చితకబాదారు. అనేకమందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా జిరా అసెంబ్లీ నియోజకవర్గంలోని మన్సూర్‌వాల్ గ్రామంలో ఈ ఘటన జరిగింది. ఇక్కడి మాల్‌బ్రోస్‌ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మద్యం తయారీ యూనిట్‌కు వ్యతిరేకంగా కొన్ని నెలల నుంచి ఆందోళన జరుగుతోంది. ఫ్యాక్టరీని వెంటనే మూసివేయాలనే డిమాండ్ చేస్తూ ఫ్యాక్టరీ ఎదుట రైతులు ధర్నా చేస్తున్నారు. ఈ మద్యం ఫ్యాక్టరీ వల్ల చుట్టుపక్కల నివాసస్థలాలతో పాటు, పంట భూములు కూడా నాశనమవుతున్నాయని

మిగతా 5లో

ప్రజలకు సేవ చేసేందుకే అధికారం

- సెమీ క్రిస్మస్ వేడుకల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు సేవచేసేందుకే అధికారమని, అధికారంలో వున్నవాళ్లంతా ప్రజాసేవకులని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలోని ఎవన్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం సాయంత్రం సెమీ క్రిస్మస్, తేనీటి విందు కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తరపున ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నవాళ్లు ప్రజలకు ఒదిగి ఉండాలనే అంశాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో తాను ఈ స్థానంలో ఉన్నానని, ఇంకా గొప్ప సేవ చేసే అవకాశం తనకు ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరూ కలిసి ఉండాలన్నది క్రిస్మస్ ఉద్దేశమని తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, పాస్టర్లను సిఎం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రులు కె.నారాయణస్వామి, అంజాద్‌భాషా, మంత్రులు తానేటి వనిత, మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, నారాయణస్వామి, ఆదిమూలపు సురేష్, జోగి రమేష్, విడదల రజని, ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, ప్రభుత్వసలహాదారు జూపూడి ప్రభాకర్, నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి ఆర్‌సిఎం బిషప్ రెవరండ్ టి జోసఫ్ రాజారావు, రెవరెండ్ డాక్టర్ జార్జ్ పాల్గొన్నారు.

పొంచివున్న నాలుగో వేవ్

- కోవిడ్ వైరస్ వేరియంట్‌ను ట్రాక్ చేయండి..
- జినోమ్ సీక్వెన్సింగ్‌కు పంపాలని రాష్ట్రాలకు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ : ప్రపంచాన్ని కరోనా వైరస్ ఇంకా వెంటాడుతోంది. జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్, అమెరికాల్లో రోజువారీ కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. నాలుగో వేవ్ ముప్పు పొంచివుందని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మంగళవారం లేఖ రాసింది. రోజువారీ పాజిటివ్ కేసుల నమూనాలను జినోమ్ సీక్వెన్సింగ్‌కు పంపించాలని సూచించింది. దీనివల్ల కొత్త వేరియంట్‌లు ఏవైనా ఉంటే త్వరగా గుర్తించవచ్చని తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కరోనా కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతుండటంతో భారత్‌లో నాలుగో వేవ్ ముప్పు ఏర్పడవచ్చునని లేఖలో ప్రస్తావించింది. టెస్ట్.. ట్రాక్.. ట్రీట్.. వ్యాక్సినేషన్.. కట్టడి.. అనే ఐదంచెల వ్యూహంతో భారత్ కరనా వ్యాప్తిని సమర్థంగా నియంత్రించగలదని తెలిపారు.



ప్రస్తుతం భారత్‌లో వారానికి 1200 కేసులు నమోదవుతుండగా, ప్రపంచవ్యాప్తంగా వారానికి 35 లక్షల కరోనా కేసులు నమోదవుతున్నాయని భూషన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈమేరకు ఏడాది జూన్‌లో కరోనా కట్టడికి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ జారీచేసిన మార్గదర్శకాలను లేఖలో ప్రస్తావించారు. కోవిడ్ కొత్త వేరియంట్‌ల వ్యాప్తిని కట్టడి చేసేందుకు వీలుగా అనుమానితులకు ముందస్తు గుర్తించి, ఐసోలేట్ చేయడం అత్యంత ఆవశ్యకమని సూచించారు.

పలు దేశాల్లో కరోనా విజృంభణ దృష్ట్యా భారత్‌లోనూ అప్రమత్తత అవసరమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం పలు సూచనలు చేసింది. జపాన్, దక్షిణకొరియా, బ్రెజిల్ వంటి దేశాల్లో కొత్త కేసులు భారీగా వెలుగు చూస్తున్నాయని రాష్ట్రాలను హెచ్చరించింది.

ఇప్పటికీ వందకు పైబడే కేసులు

దేశంలో కోవిడ్ వ్యాక్సినేషన్ పూర్తయి చాలా రోజులు అవుతున్నా.. ఇప్పటికీ రోజువారీ కేసులు వందల సంఖ్యలో కోవిడ్ కేసులు నమోదవుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం అవుతుంది. మంగళవారం ఉదయం నాటికి గడిచిన 24 గంటల్లో 112 కరోనా కేసులు నమోదయ్యాయి. మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య 3,490కి చేరుకుందని కేంద్ర ఆర్యోగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు తీవ్రవాదులు మృతి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లా ముంజ్ మార్గ్‌లో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు లష్కరే తోయిబా తీవ్రవాదులు మరణించినట్లు కాశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. మృతులను షోపియాన్‌కు చెందిన లతీఫ్ లోన్, అనంతనాగ్‌కు చెందిన ఉమర్ నజీర్‌గా గుర్తించారు. కాశ్మీరీ పండిట్ పురాణ కృష్ణభట్ హత్యలో లతీఫ్ లోన్, నేపాల్‌కు చెందిన టిల్ బహదూర్ థాపా హత్యలో ఉమర్ నజీర్ ప్రమేయం ఉందని పోలీసులు ట్వీట్ చేశారు. సంఘటనా స్థలంలో ఎకె 47 రైఫిల్, రెండు పిస్టల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పోలీసు పోస్టుల భర్తీలో వయోపరిమితి పెంచాలి

- యువజన సంఘాల ధర్నా

● లోపలి పేజీలో.. ●

రాజ్యసభ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా విజయసాయి రెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా వైసిపి పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డిని నియమించారు. ఈ విషయాన్ని మంగళవారం రాజ్యసభలో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రకటించారు. విజయసాయి రెడ్డితో పాటు నామినేటెడ్ ఎంపి పిటి ఉషను కూడా ప్యానెల్ వైస్ చైర్మన్‌గా నియమించారు. ప్యానెల్ వైస్ చైర్మన్‌గా తనను తిరిగి నామినేట్ చేసినందుకు రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖర్, ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిలకు విజయసాయిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎంపిలంతా సంతృప్తి చెందేలా రాజ్యసభ సజావుగా జరిగేలా తాను ప్రయత్నిస్తానని అన్నారు. తన బాధ్యతను అత్యంత ధర్మనిష్టతో నెరవేరుస్తానని, సభ ప్రశాంతంగా, అర్థవంతంగా జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

డిజిపి పై చంద్రబాబు ఫైర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'కత్తిపట్టిన వాడు బాధితుడట... దాడులకు గురైన టిడిపి వాళ్లు నిందితులట.'. మాచర్లలో ఏమి జరిగిందో, నిజానిజాలు ఏమిటో రాష్ట్రం మొత్తానికి తెలుసు. ఒక్క పోలీసులకు తప్ప" డిజిపి గారూ... ఖాకీ డ్రస్ సిగ్గుపడుతోంది" అని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ట్వీట్ చేశారు. కాగా సత్తెనపల్లిలో కుమారుడి మృతితో తురకా గంగమ్మ కుటుంబానికి వచ్చిన ప్రభుత్వ పరిహారాన్ని మంత్రి అంబటి రాంబాబు కాజేయబోయిన ఘటనపై చంద్రబాబు స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేస్తూ ఛీ... మీరు పాలకులా అని ప్రశ్నించారు.

ప్రతిపక్షాల తీరు సరికాదు : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా ప్రతిపక్షాలు ఏదో ఒక వంకతో ప్రభుత్వంపై దుష్ప్రచారానికి దిగడం సరైంది కాదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇపుడున్న సంక్షేమ పథకాలను తెలుగుదేశం హాయంలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలు, మహిళల సాధికారత కోసం కృషి చేస్తోందని అన్నారు. పరిపాలనను కూడా ప్రజల వద్దకు తీసుకుని వెళ్లారని అన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

రేపు ఉడాయ్ కీలక సమావేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలకు ఆధార్‌ను అనుసంధానం చేస్తున్న ం ప్రభుత్వం త్వరలో అన్ని పథకాలకు ఆధార్ తప్పనిసరిచేయాలని భావిస్తోంది. ఈ మేరకు గురువారం కీలక సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పథకాల లబ్దిని అందించేందుకు కెవైసి (నో యువర్ కస్టమర్), ఏయుఏ (ఆథంటిఫికేషన్ యూజర్ ఏజెన్సీ)ల వినియోగాన్ని మరింత విస్తరించాలని భావిస్తోంది. అలాగే ఆధార్ వినియోగం శాతాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా కొత్త తరహా పరికరాలను ఉపయోగించాలని కూడా యోచిస్తున్నారు. ఇదే సమయంలో క్షేత్ర స్థాయిలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటుచేసేందుకు కూడా చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటివరకు ఆధార్ ద్వారా అమలు జరుగుతున్న పథకాల పురోగతిపైనా కీలకంగా చర్చించాలని భావిస్తున్నారు. కొన్ని చోట్ల లబ్దిదారులు పథకాల లబ్ది అందుకునేందుకు రబ్బర్ వేలు, క్లోన్డ్ వేలు, ఇతర నిషిద్ధ విధానాలను అవలంభిస్తున్నట్లు వస్తున్న వార్తలపైనా చర్చించాలని భావిస్తున్నారు.

సర్వేయర్ ఇంట్లో ఎసిబి సోదాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా నరసరావుపేట డివిజన్ సర్వేయర్ వెంకటేశ్వర్లు ఇంట్లో ఎసిబి అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. ఎసిబి అధికారుల వివరాల మేరకు..ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై గుంటూరులోని రాజేంద్రనగర్ ఒకటోలైనులో ఉంటున్న ఆయన నివాసంలో ఎసిబి అధికారులు సోదాలు చేసి రూ.2.17 కోట్ల అక్రమ ఆస్తులను గుర్తించారు. గుంటూరులో మూడంతస్తుల నివాసం, రెండు అపార్టుమెంట్లు, గుంటూరు, పల్నాడు జిల్లాలోని ఉప్పలపాడు, ఊటుకూరులో 15 ఇళ్ల స్థలాలు, 15.25 ఎకరాల వ్యవసాయ భూమి, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, బంగారం, వెండి ఆభరణాలు, బ్యాంకు బ్యాలెన్సు, విలువైన గృహోపకరణాలు ఉన్నట్లు ఎసిబి అధికారుల సోదాల్లో వెల్లడైంది. వెంకటేశ్వర్లును అరెస్టు చేసి విజయవాడ కోర్టులో హాజరు పరిచారు.

పోలీసు పోస్టులకు వయోపరిమితి పెంచాలి

- యువజన సంఘాల ధర్నాలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు డిమాండ్

ధర్నా చేస్తున్న పోలీసు అభ్యర్థులు (ఇన్‌సెట్‌లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు)

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలీసు ఉద్యోగాల భర్తీలో వయోపరిమితిని ఐదేళ్లు పెంచాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యాన మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వద్ద ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొని యువతకు లక్ష్మణరావు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీలను భర్తీ చేస్తామని ఎన్నికల ముందు వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని, ఆచరణలో అటువంటిదేమీ చేయకపోగా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లే విధంగా వయస్సు పరిమితిని విధించారని తెలిపారు. దీంతో నాలుగేళ్లుగా ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్న వారు అనర్హులుగా మారారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వయస్సు పరిమితిని పెంచాలని కోరారు.

డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న మాట్లాడుతూ ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రచారంలో ఎక్కడెళ్లినా వేలకొలది ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి, అధికారంలోకి రాగానే నిబంధనల పేరుతో నియామకాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మాట ఇచ్చి మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి ఆచరణలో మడమ తిప్పడంతోపాటు ప్రశ్నించిన వారిపై పోలీసులను ప్రయోగించడంతో పాటు కేసులు బనాయిస్తున్నారని వివరించారు. ఈ నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నిరుద్యోగ పోరాట సమితి నాయకులు సిద్ధిక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా నిరుద్యోగులకు రాష్ట్రంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. పిడిఎస్‌యు నాయకులు రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నిసార్లు ప్రశ్నించినా, సమస్యను చెబుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని వివరించారు. ఎఐవైఎఫ్ నాయకులు రాజేంద్ర, ఎన్ఎస్‌యుఐ నాయకులు శ్రీను మాట్లాడుతూ పోలీసు ఉద్యోగుల వయో పరిమితి మరో ఐదేళ్లు పెంచే వరకూ ఆందోళన విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, కృష్ణకాంత్, బాజీబాబు, శివ, నిజాం, డానీ, చిరు, హరి, నాగ్ పాల్గొన్నారు.

నేడు 5,18,740 ట్యాబ్‌ల పంపిణీ

బాపట్లలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థులు, 59,176 మంది ఉపాధ్యాయులకు బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్‌తో రూ.688కోట్ల విలువైన 5,18,740 శామ్‌సంగ్ ట్యాబ్‌లు పంపిణీని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లిలో సిఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుంది. ఇంటర్నెట్ సౌకర్యం లేని విద్యార్థులకు ఆఫ్‌లైన్‌లో కూడా ఎక్కడైనా, ఎప్పుడైనా 24/7 పాఠ్యాంశాలు అందుబాటులో ఉండేలా 8,9 తరగతుల కంటెంట్ మెమెరీ కార్డు ద్వారా ట్యాబ్‌ల్లో ప్రీలోడ్ చేశారు. పిల్లలకు సులభంగా పాఠ్యాంశాలు అర్ధమయ్యేలా టెక్స్ట్‌రూపంలోనూ, చిత్రాలు, వీడియో, ఆడియో, త్రీ డైమన్షన్ ఫార్ములాలో యానిమేషన్లతో రూపొందించిన కంటెంట్‌ను పొందుపరిచారు. పిల్లలు తమ స్థాయిని స్వయంగా అంచనా వేసుకునేలా అసెస్‌మెంట్ విధానం, ప్రతి చాప్టర్ తర్వాత 40,50 ప్రశ్నలు, వివిధ గ్రేడ్లలో మాక్ పరీక్షలు నిర్వహిస్తారు. అవాంఛనీయ సైట్లు, యాప్స్‌ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్‌వేర్, మూడేళ్లపాటు వారంటీ సదుపాయం కల్పించారు. సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో ఇవ్వాలని , ఒక వారం రోజుల్లో రిపేరు చేసి ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చారు.

ఇంధన పొదుపు కోసం ప్రత్యేక కార్యాచరణ

- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎనర్జీ కన్జర్వేషన్ సెల్ సహకారంతో ఇంధన పొదుపు, విద్యుత్ వృథాను నివారించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోందని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. విజయవాడలో మంగళవారం ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఇంధన వారోత్సవాలు-2022 అవార్డులను మంగళవారం ప్రధానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్‌ను సాధించడమే లక్ష్యంగా పెట్టుకుందని తక్కువ ధరతో ఉత్పత్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అవార్డులు అందుకున్న సంస్థలు ఇవే

ఎన్‌టిపిసి, సింహాద్రి నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (విశాఖపట్టణం), పడుగుపాడు (నెల్లూరు), కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్(వడ్డేశ్వరం), డివిజనల్ రైల్వే (విజయవాడ), ఎపిఎస్‌ఆర్‌టిసి బస్ స్టేషన్ (చిత్తూరు), ఏసియన్ పెయింట్స్ (విశాఖపట్టణం), ఎన్ఎస్ఎల్ టెక్స్ టైల్స్ లిమిటెడ్(యడ్లపాడు) బంగారు పతకాలు పొందాయి. అలాగే ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (విజయవాడ) ఉదయానంద హాస్పిటల్ ప్రైవేటు లిమిటెడ్(నంద్యాల), ఎపిఎస్ ఆర్‌టిసి బస్‌డిపో (మద్దిలపాలెం), గ్రామ పంచాయతీ (తొలుకోడు) ఎన్‌విహెచ్ ఇండియా (అనంతపురం), ఎన్ఎస్ఎల్ టెక్స్ టైల్స్ లిమిటెడ్(ఇంకొల్లు) డాక్టర్ నార్ల తాతారావుథర్మల్ పవర్ స్టేషన్(ఎపి జెన్‌కో ఇబ్రహీంపట్నం) వెండి పతకాలు సాధించాయి.

'సంఘం శరణం గచ్ఛామి' నాటికలో ఓ దృశ్యం

అంబేద్కర్ జీవితావిష్కరణ నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్టు సాక్షాత్కరించారు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు. ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో 'సాంస్కృతిక బహుజన ఉత్సవాలు' అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో నిర్వహించారు. 'సంఘం శరణం గచ్ఛామి' పేరుతో మంగళవారం అంబేద్కర్ జీవిత చరిత్రను నృత్యరూపక ప్రదర్శన చేశారు. విద్యను అభ్యసించే సమయంలో అంబేద్కర్ ఏ రకంగా వివక్షకు గురయ్యారు..ఉన్నత విద్య కోసం ఏ రకమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారన్న అంశాలను కళ్లకు కట్టినట్టు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు చూపించారు. న్యాయ శాఖమంత్రిగానూ, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేపట్టిన కృషిని సవివరంగా తెలియజేసే విధంగా ఈ ప్రదర్శన సాగింది. అంబేద్కర్ అంటే ఒక్క వివక్షకు వ్యతిరేకంగా పోరాడే నాయకుడు కాదని, మహిళలు, మైనార్టీలతో పాటు, అందరికీ సమాన హక్కులుండాలని ఏ రకంగా కృషి చేశారన్నది ఈ నాటక ప్రదర్శన ద్వారా తెలియజేసే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, అదనపు ఎస్‌పి హనుమంతప్ప, డిఎస్‌పి ఎ.శ్రీనివాసులు, బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకులు కృష్ణమూర్తి, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జీలను బదిలీ చేయొద్దు

కేంద్ర న్యాయ శాఖ మంత్రికి ఎపి న్యాయవాదుల జెఎసి వినతి

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో



ఇద్దరు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తులను బదిలీ చేయొద్దని ఎపి అడ్వకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) కోరింది. ఈ మేరకు మంగళవారం కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజును జెఎసి సభ్యులు జడ శ్రవణ్‌కుమార్, కృష్ణారెడ్డి, సువ్వారి శ్రీనివాస్, పుల్లగుర నాగరాజు, గింజపల్లి సుబ్బారావులు కలిసి వినతి అందజేశారు. ఇద్దరు ఏపి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ భట్ దేవనంద్, జస్టిస్ డి. రమేష్ బదిలీకి కొలీజియం చేసిన సిఫార్సును నిలుపుదల చేయాలని కోరారు. అలాగే ఏపిలో న్యాయవ్యవస్థ స్వేచ్ఛను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇద్దరు ఏపి హైకోర్టు న్యాయమూర్తులపై తప్పుడు సమాచారం ఇచ్చారని జడ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. జడ్జీల బదిలీపై పునరాలోచన చేయాలని కోరామన్నారు. న్యాయం చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని శ్రవణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఇద్దరు జడ్జీల బదిలీతో ఏపి న్యాయవ్యవస్థపై ప్రభావం ఉంటుందన్నారు. అలాగే జడ్జీల బదిలీపై రాష్ట్రపతి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, కేంద్ర హోం మంత్రిని కలిసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఏపిలో రాజ్యాంగం ఏవిధంగా ఉందో అందరికీ తెలుసని అన్నారు. న్యాయమూర్తులు ప్రజలకు న్యాయం అందిస్తు ముందుకు వెళ్లారని తెలిపారు. నియామకం అయిన కొద్ది రోజులకే న్యాయమూర్తులను బదిలీ చేశారని విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారని, అనుకూలంగా తీర్పులు రావడం లేదని ఈ ఇద్దరు న్యాయమూర్తులను బదిలీ చేశారని విమర్శించారు.

పరిహారం కోసం లంచం అడిగారు

- మంత్రి అంబటిపై మృతుని తల్లిదండ్రుల ఆరోపణ
- నిరూపించాం...రాజీనామా చేయ్ : జనసేన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో కొద్ది నెలల కితం తమ కుమారుడు తురకా అనిల్ సెప్టిక్ ట్యాంకులో పడి మృతి చెందితే ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేసిందని, ఇందులో రూ.2.50 లక్షలు ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త చల్లంచల్ల సాంబశివరావు, మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారని మృతుని తల్లిదండ్రులు తురక గంగమ్మ, పర్లయ్య ఆరోపించారు. ఈ మేరకు గుంటూరులోని జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం వారు మీడియాతో మాట్లాడారు. చల్లంచర్ల సాంబశివరావు డబ్బు డిమాండ్ చేసిన విషయాన్ని మంత్రి అంబటి రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా సొమ్ము ఇవ్వాల్సిందేనని ఆయన కూడా గదమాయించారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సొమ్మును అంబటి రాంబాబు దోచుకుంటున్నారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ ఇటీవల సత్తెనపల్లి మండలం దూళిపాళ్లలో జరిగిన రైతు భరోసా యాత్ర సభలో చేసిన ఆరోపణలను నిజమని నిరూపిస్తే రాజనామా చేస్తానని అంబటి రాంబాబు ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారని తెలిపారు. ఇప్పుడు స్వయంగా బాధితులే వాస్తవం చెప్పినందున రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతుని తల్లిదండ్రుల మాటలకు సమాధానం చెప్పలేక మంత్రి అంబటి దాటవేత ధోరణిలో మాట్లాడుతున్నారని విమర్శించారు. గంగమ్మ, పర్లయ్యకు ఏమైనా జరిగితే మంత్రి అంబటి రాంబాబు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం నుంచి రెవెన్యూ డివిజన్ కార్యాలయం వరకు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

పవన్ కల్యాణ్‌కు పుట్టగతులుండవు : అంబటి

తనపై లేనిపోని ఆరోపణలు చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పుట్టగతులుండవని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు దుయ్యబట్టారు. పరిహారం కోసం లంచం అడిగాననే పవన్ ఆరోపణలు, బాధితుల ప్రెస్‌మీట్ నేపథ్యంలో సత్తెనపల్లిలోని వైసిపి కార్యాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. ఆగస్టు 20న రెస్టారెంట్ డ్రెయినేజీ పూడిక పనిలో భాగంగా ఇద్దరు యువకులు, యజమాని చనిపోయారని తెలిపారు.

పరిహారం ఇచ్చేదాక యజమాని మృతదేహాన్ని తీసుకెళ్లడానికి వీల్లేదంటూ యువకుల కుటుంబీకులు ఆందోళనకు దిగగా, ఒక్కొక్కరికి రూ.2.5 లక్షల చొప్పున యజమాని కుటుంబీకులు ఇచ్చారని తెలిపారు. ఇది తెలిసిన తాను వారితో మాట్లాడి ప్రభుత్వం తరపున రూ.5 లక్షలు ఇప్పిస్తానని, అందులో సగం యజమాని కుటుంబానికి ఇవ్వాలని కోరానని వివరించారు. దీన్ని జనసేన నాయకులు వక్రీకరించారని మండిపడ్డారు.

'అదాని ప్రదేశ్'గా మారుస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఉమామహేశ్వరరావు మాట్లాడు తూ మున్సిపల్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికలకు ముందు వైసిపి ఇచ్చిన హామీని గద్దెనెక్కాక విమర్శించడం తగదన్నారు. ఉద్యోగులకు వర్తించే రిటైర్డుమెంట్ బెనిఫిట్స్, ఇతర సౌకర్యాలు పారిశుధ్య కార్మికులకు వర్తించడం లేదని తెలిపారు. కరోనా సమయంలో మున్సిపల్ కార్మికులు ఎంతగానో కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఇస్తామన్న రూ.50 లక్షలు పరిహారం నేటికీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి మాట్లాడుతూ అధికారంలో ఉన్న పాలకులకు కార్మికుల సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. వారి సమస్యలు వినిపించేందుకు కార్మిక సంఘాలకు కనీసం సమయం కూడా ఇవ్వకపోవడం తగదన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబుళుతదితరులు ప్రసంగించారు. మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప్ప, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా మహాప్రదర్శన

మహాసభ వేదిక నుంచి అభివాదం చేస్తున్న నాయకులు

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభ సందర్భంగా అనంతపురం నగరంలో మున్సిపల్ వర్కర్స్ చేపట్టిన మహాప్రదర్శన ఉత్సాహభరితంగా సాగింది. వేలాదిగా తరలి వచ్చిన కార్మికులు ఎర్ర జెండాలను చేతబట్టి నగర వీధుల్లో కదం తొక్కారు. కృష్ణకళా మందిరం నుంచి టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదుగా నగర పాలక సంస్థ కార్యాలయం వరకూ మహాప్రదర్శన సాగింది. డప్పుల మోతలతోపాటు, మహాప్రదర్శన ముందు భాగంలో మత సామరస్యం చాటే విధంగా మూడు రంగులతో ముగ్గురు వ్యక్తులు ఎరుపు, తెలుపు, పసుపు దుస్తులు ధరించారు. వారికి అటూఇటు అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, అంబేద్కర్ వేషధారణలో ఉన్నవారు నడిచారు. వారి వెనుకభాగంలో సిఐటియు ముఖ్య నేతలు, కార్మికులు ముందుకు కదిలారు. మహాప్రదర్శనలో పాల్గొన్న నాయకులకు పలు కూడళ్లలో మెడికల్ రిప్రజెంటేటివ్స్, ఎపి పంచాయతీ వర్కర్స్ యూనియన్, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ కార్మికులు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. ఎర్ర జెండాలు చేతబట్టిన కార్మికులు అనంతపురం నగర పాలక సంస్థ ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణం వరకు ప్రదర్శన చేపట్టారు. నగరవాసులు ఈ మహాప్రదర్శనను ఎంతో ఆసక్తిగా గమనించారు.

మూడో త్రైమాసికంలో... మూడొంతులు ఓడినే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

మూడో త్రైమాసికంలోనూ ఓవర్‌డ్రాఫ్ట్ భారం పెరుగుతోంది. అక్టోబర్ నుంచి డిసెంబర్ 17వ తేదీ వరకు 26 రోజులపాటు ఓడిలపైనే ఆధారపడాల్సివచ్చింది. డిసెంబర్‌లోనే 15 రోజులపాటు రాష్ట్ర ఖజానా ఓవర్‌డ్రాఫ్ట్‌లో ఉన్నట్లు తేలింది. ఈ నెల్లో తొలి ఎనిమిది రోజులు వరుసగా ఓడీలోనే ఉండగా, తరువాత ఇప్పుడు మళ్లీ ఆరు రోజులు ఓడిలో ఉంది. రిజర్వ్‌బ్యాంకు నుంచి తీసుకునే బహిరంగ మార్కెట్ రుణాలపై ఉన్న ఆంక్షల కారణంగా ఈ నెల్లో ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రుణం రాలేదు.

అందుకే ఎక్కువగా ఓవర్‌డ్రాఫ్ట్‌లతోనే ఖజానాను నెట్టుకు వస్తున్నారు. దీనివల్ల ఖజానాకు పెను భారం కావడంతో పాటు రిజర్వ్‌బ్యాంకు వద్ద పరపతి సన్నగిల్లుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
రింగురోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగురోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్, బెంజి సర్కిల్, విజయవాడ - 520008.
ఫోన్ : (0866) 2475029 (Gen) ,(0866) 2485260 (Mgr) ఇ-మెయిల్ :iob1067@iob.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 (రూల్సు) యొక్క 3(1) రూలుతో కూడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 (SARFAESI చట్టం) యొక్క 13(2) విభాగం ప్రకారం.

1) SARFAESI చట్టం ప్రకారం క్రింది సంతకందారు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా మరియు నియమావళి యొక్క 3వ నియమంతో కూడిన 13(2) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు చట్టం 13(2) విభాగం ప్రకారం దిగువ జాబితాలో పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు (ఇప్పటి నుండి ఋణగ్రహీతలుగా పరిగణింపబడతారు)లు క్రింద తెలిపిన వివరాలు ప్రకారం నోటీసులో తెలుపబడిన మొత్తములను నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
2) సదరు నోటీసులు బట్వాడా కాకుండా పోస్టల్ అథారిటీ వారిచే తిరిగి వచ్చినవి లేదా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు స్వీకరించినట్లు ధృవీకరించ లేదు. కనుక డిమాండ్ నోటీసు ప్రచురణను విస్తృతపరమైన హెచ్చరిక నిమిత్తం బ్యాంకు చేపట్టినది. సదరు చట్టం ప్రకారం సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణముల యందు ఈ నోటీసులను దిగువ సంతకందారు అతికించినారు. సదరు నోటీసు కాపీలు దిగువ సంతకందారుని వద్ద లభిస్తాయి మరియు ఈ నోటీసు కాపీలను పొందగోరిన సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు దిగువ సంతకందారు నుండి ఏపనిదినమునైనా సాధారణ ఆఫీసు వేళలలో పొందవచ్చును.
3) పై నేపధ్యం (అంశము) ఆధారంగా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 దినములలోగా ఈ దిగువ సూచించిన మొత్తములు సదరు తేది నుండి ఋణం మరియు ఇతర డాక్యుమెంట్లు ప్రకారం చెల్లింపు చేయు తేది వరకు ఒప్పందపు రేట్ల ప్రకారం భవిష్యత్తు వడ్డీతో సహా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు వారికి చెల్లించవలసినదిగా సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులను మరొకసారి ఈప్రకటన మూలముగా కోరటమైనది. ఋణబాకాయిలు తిరిగి చెల్లింపు చేయు నిమిత్తం సెక్యూరిటీగా దిగువతెలిపిన ఆస్తులను సంబంధిత ఋణగ్రహీతలు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు వారికి తనఖాపెట్టియున్నారు.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	బకాయి మొత్తం*	డిమాండ్ నోటీసు తేది
1. మెస్సర్స్ కాంచీపురం మంగళం సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత), రిజిష్టర్డు ఆఫీస్ & యూనిట్ చిరునామా : డి.నెం.59ఎ-9-11, ఆర్‌సిసి డాబా, సాయిబాబా గుడి రోడ్డు, విద్యుత్ కాలనీ, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010. 2. శ్రీ అవినాష్ గుప్తాస్ గొడవర్తి (డైరెక్టర్/హామీదారు/ తనఖాదారు) తండ్రి : ప్రసాద్ గుప్తా గొడవర్తి, ఫ్లాట్ 6, 5వ అంతస్తు, స్నేహ టవర్స్, ఎ ప్లస్ ఫంక్షన్ హాల్ ప్రక్కన, టిక్కిల్ రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520010. 3. శ్రీ సత్యనారాయణ వీరగంధం (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు) తండ్రి : పోతురాజు వీరగంధం, # 3-135, ఎస్‌సిబి కాలనీ, సంతగుడిపాడు, రొంపిచర్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522615.	తేది.31-10-2022 నాటికి రూ.3,83,89,217/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం నెలసరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.	19-11-2022

ఆస్తి నెం.-1 : ఆస్తి యజమాని : శ్రీ సత్యనారాయణ వీరగంధం - తేది.08.11.2016 నాటి రిజిష్టర్డు రిలీజ్ డీడ్ నెం.7502/2016 ప్రకారం ఆంధ్రప్రదేశ్ - 522233, గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్ ఏరియా, యడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామం వద్ద సర్వే నెం.280/2ఎ లోని ఎ.3.90 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ నివాస భూమి యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు: జంపాని వీర రాఘవయ్య గారి భూమి, దక్షిణం : పొలూరి శివ రామయ్య గారి భూమి, పడమర : గుంటూరు జిల్లా, యడ్లపాడు మండల పరిధి, తిమ్మాపురం గ్రామం, డి.నెం.276/బిలో ఉన్న వెడల్పు రోడ్డు. షెడ్యూలు ఆస్తిలో పశ్చిమ సరిహద్దు వైపు ఉన్న 15 మీ॥ల వెడల్పు బజారు కొంతమేర, షెడ్యూలు ఆస్తి ఎ. 5.44 సెంట్ల విస్తీర్ణంలో సర్వే నెం.280-బిలో 'నవరత్నాల క్రింద పేదలకు ఇల్లు' ఆస్తి కొంతమేర మరియు సర్వే నెం.280-2ఎలోని ఆర్‌సిసి రోడ్డు కొంతమేర, ఉత్తరం : బద్దులూరి మోహన మురళీధర్ గారి భూమి.

ఆస్తి నెం.-2 : ఆస్తి యజమాని : శ్రీ అవినాష్ గుప్తాస్ గొడవర్తి - తేది.21.06.2021 నాటి రిజిష్టర్డు అమ్మకపు దస్తావేజు నెం.5298/2021 ప్రకారం ఆంధ్రప్రదేశ్ - 521137, కృష్ణాజిల్లా, ఎపిసిఆర్‌డిఎ రీజియన్, జివిఎమ్‌సి, పంటకాలువ రోడ్డు మీదుగా, పెనమలూరు మండలం, తాడిగడప, శ్రీ విహార్ ప్రక్కన గేటెడ్ కమ్యూనిటీ, లిమ్రా కాలనీ మెయిన్ రోడ్డు మీదుగా, తాడిగడప 4వ వార్డు సచివాలయం మీదుగా, సమీప డోర్ నెం.5-56, తాడిగడప యొక్క రీ సర్వే సబ్ డివిజన్ డి.నెం.5/3ఎ, తాడిగడప, డి.నెం.5/3తో ఆర్‌సిసి రూఫ్‌తో ఉన్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు గల (61.50 చ॥మీ॥లకు సమానమైన 73.56 చ॥గ॥ల విస్తీర్ణం) నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు గల పంచాయితీ రోడ్డు, దక్షిణం : దోనాదుల వెంకట నాగమణి గారి ఆస్తి, పడమర : పాపోలు సుబ్బారావు మొ॥ వారి ఆస్తి, ఉత్తరం : యలవర్తి అనురాధ మరియు పెదసానగంటి నాగ మల్లేశ్వరరావు గార్ల ఆస్తి.

* పైన తెలిపిన తేది నుండి చెల్లింపుచేయు తేది వరకు అంగీకరించిన ఒప్పందపు రేట్ల ప్రకారం తదుపరి వడ్డీ / మిగిలినవి చెల్లించాలి.
4) పైన చెప్పినట్లుగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి చెల్లింపు చేయుటలో సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు విఫలమైనచో, SARFAESI చట్టం 13(4) విభాగం మరియు సదరు నియమావళి ప్రకారం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారు పై సెక్యూర్డ్ ఆస్తులపై తగు చర్యలు చేపట్టెదరు మరియు అందుకు ఎదురయ్యే అన్ని ఖర్చులు మరియు పరిణామములకు సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బాధ్యులగుదురు.
5) ఇంకను తెలియపరచునది ఏమనగా, చట్టంలోని 13వ విభాగంలోని ఉపవిభాగం (8) నియమములు క్రింద లభించే సంబంధిత కాలం పరిధిలో తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.
6) అలాగే ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా మార్గముల ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను పేర్కొన్న ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బదిలీ చేయుట SARFAESI చట్టం ప్రకారం నిషేదించటమైనది. ఏ వ్యక్తి అయిన చట్టం లేదా నియమావళి లోని నియమాలను ఉల్లంఘించిన లేదా వ్యతిరేకతను ప్రోత్సహించిన సదరు చట్టంలోని 29వ విభాగం ప్రకారం జైలు శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుతుంది.

తేది : 19-11-2022
స్థలం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

సిపిఎం నుండి రామకృష్ణ బహిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు ఎం. రామకృష్ణను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అవినీతి, ఆర్థిక అరాచకత్వం, క్రమశిక్షణ రాహిత్యం, ప్రజా ఉద్యమాల విచ్ఛిన్నానికి ప్రయత్నించడం తదితర ఆరోపణలు రుజువు అవడంతో బహిష్కరించినట్లు ప్రకటించారు.

ఐక్య పోరాటాలు పెరగాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభలో సిహెచ్.నర్సింగరావు పిలుపు

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి

కార్మిక ఐక్య పోరాటాలు మరింతగా పెరగాల్సిన అవసరముందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభ అనంతపురం నగరంలోని ఆకుల లక్ష్మి ప్రాంగణం (షిర్డీసాయి కల్యాణ మండపం)లో మంగళవారం మధ్యాహ్నం ప్రారంభమైంది. తొలుత ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. సంతాప తీర్మానం అనంతరం మహాసభ ప్రారంభమైంది. ఫెడరేషన్ అధ్యక్షులు సుబ్బరాయు సోమయ్య, సామ్రాజ్యం, విజయకుమార్, డేవిడ్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముఖ్య అతిథి సిహెచ్.నర్సింగరావు ప్రారంభోపన్యాసం చేశారు. అంతర్జాతీయంగా, జాతీయంగా జరుగుతున్న కార్మికోద్యమాల గురించి వివరించారు. ప్రపంచ దేశాల్లో చాలా చోట్ల పెద్ద ఎత్తున కార్మికోద్యమాలు జరుగుతున్నాయన్నారు. మన దేశంలో ఆ స్థాయి ఉద్యమాలు జరగాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐక్య ఉద్యమాలు మరింతగా పెరగాల్సి ఉందని తెలిపారు.

ప్రతినిధుల సభలో ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు

సొంత బలాన్ని మరింతగా పెంచుకోవాలని సూచించారు. బలం పెరగడం ద్వారానే హక్కులను సాధించుకోగలమన్నారు. కార్మికవర్గ సమస్యలపై పోరాటంతోపాటు పనిచేసే ప్రాంతాల్లో విస్తరణకు కృషి జరగాల్సి ఉందని తెలిపారు. మహాసభలో ఈ దిశగా చర్చించి నిర్ణయాలు చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై జరిగిన పోరాటాలను వివరించారు. కోవిడ్ సమయంలో మున్సిపల్ కార్మికులు చేసిన కృషిని తెలియజేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఎమ్మెల్యే కారు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కుటుంబ సభ్యులతో మంగళవారం హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం వస్తుండగా కామవరపుకోట మండలం ఆడమిల్లి వద్ద కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ఎమ్మెల్యే ఎలిజా తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆడమిల్లి గ్రామం వద్ద తెల్లవారుజామున మూడు గంటల సమయంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ సమయంలో కారులోని ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో కారులో ఉన్న వారందరూ సురక్షితంగా బయటపడ్డారు. కారు వేగానికి విద్యుత్ స్తంభం విరిగిపోయింది. ఆ పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయింది. కారుపై పడిన స్తంభానికి సంబంధించిన విద్యుత్ తీగలకు కరెంట్ సరఫరా లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కారులో ఎమ్మెల్యేతో పాటు ఆయన భార్య ఝాన్సీ, పెద్ద కుమారుడు సందీప్, గన్‌మెన్, డ్రైవర్ ఉన్నారు. మరోకారులో జంగారెడ్డిగూడెం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అది ఎపిఐఐసి స్థలమే

కేసును ఉపసంహరించుకుంటున్నాం : ఆర్‌టిసి

ప్రజాశక్తి- యంత్రాంగం

బాపట్లలో ఆర్‌టిసికి కేటాయించిన స్థలాన్ని 2003లోనే ఎపిఐఐసి వెనక్కు తీసుకుందని ఈ స్థలంతో ఆర్‌టిసికి ప్రస్తుతం ఎలాంటి సంబంధమూ లేదని ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రకటించింది. ఆ స్థలం ఎపిఐఐసిదేనని తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఎపిఎస్ ఆర్‌టిసి ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్‌టిసి అవసరాల కోసం బాపట్లలో 1990లో 1291/2ఎ సర్వే నంబర్‌లో 10.62 ఎకరాలను రూ 3,60,771.45 చెల్లించి కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌టిసి 6.54 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టిందని, మిగిలిన 4.08 ఎకరాలను భవిష్యత్ అవసరాల కోసం ఖాళీగా ఉంచిందని పేర్కొంది. భూమిని ఖాళీగా ఉంచినందున 2002 డిసెంబర్ 27 ఎపిఎస్‌ఆర్‌టిసి గుంటూరు డివిజనల్ మేనేజర్‌కు ఎపిఐఐసి నోటీసు ఇచ్చిందని తెలిపింది. మళ్లీ 2003 ఏప్రిల్ 25న, ఆగస్టు 26న రెండు పర్యాయాలు ఎపిఐఐసి షోకాజ్ నోటీసులను ఇచ్చి 2003 డిసెంబర్ ఎనిమిదిన వెనక్కు తీసుకుందని తెలిపారు. తమ స్థలం అన్యాక్రాంతం అవుతుందనిబాపట్ల ఆర్‌టిసి డిపో మేనేజర్ తహాశీల్దార్‌కు, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును వెనక్కు తీసుకుంటున్నట్లు తెలిపింది.

చట్టబద్ధంగానే లీజ్‌కు ఇచ్చాం : బాపట్ల కలెక్టర్

రెవెన్యూ స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని చట్టబద్ధంగా, క్రమపద్ధతిలోనే వైసిపి కార్యాలయానికి 33 సంవత్సరాల పాటు లీజు పద్ధతిలో కేటాయించామని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని వైసిపి కార్యాలయానికి కేటాయించడంలో ఎలాంటి అక్రమాలూ జరగలేదన్నారు. 2020లో రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిరుపయోగంగా ఉన్న ఖాళీ భూములన్నింటితో ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని చెప్పారు. ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటుతో ఆ భూమిపై ఎపిఐఐసి యాజమాన్య హక్కులు, అధికారాలను రిజమ్షన్ చేస్తూ అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. ఆ ఉత్తర్వుల ద్వారా ఎపిఐఐసికి, ఆర్‌టిసికి ఆ భూమితో ఎలాంటి సంబంధమూ లేదని, యాజమాన్య హక్కులన్నీ రెవెన్యూ శాఖకు చెందుతాయని తెలిపారు. ల్యాండ్ బ్యాంక్‌లో ఖాళీ భూమిని గుర్తించి 2016 జిఒ ఆధారంగా వైసిపి శాసనసభ్యులు ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారని, 50 శాతానికి మించిన మెజార్టీ ఉన్న రాజకీయ పార్టీకి భూమి కేటాయించే అధికారాలు ఉన్న చట్టాలను పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. సంబంధిత దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం కేబినెట్‌లో అధికారికంగా ఆమోదించిందన్నారు. ఆ మేరకు 33 సంవత్సరాల అద్దె ఒప్పందాలు జరిగాయని వివరించారు.

ఎన్‌ఐఎఫ్‌ఇఆర్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపి గురుమూర్తి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎన్‌ఐఎఫ్‌ఇఆర్) కౌన్సిల్ మెంబర్‌గా తిరుపతి ఎంపి గురుమూర్తి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి, ఎంపి మిధున్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఔషధ శాస్త్రాలలో అధునాతన అధ్యయనాలు, పరిశోధనలకు అత్యుత్తమ కేంద్రంగా మారాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన మొదటి జాతీయ సంస్థ ఇది. భారత ప్రభుత్వంలోని రసాయనాలు, ఎరువుల మంత్రిత్వశాఖ, ఫార్మాస్యూటికల్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. దేశంలోనే కాకుండా ఆగ్నేయాసియా, ఆఫ్రికా దేశాలకు ఔషధ శాస్త్రాలు సంబంధిత రంగాల్లో సహకారం అందించడానికి ఈ సంస్థను నెలకొల్పారు.

అప్పులపై శ్వేతపత్రం : సిపిఐ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అప్పులు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండు చేశారు. ఆంధ్రప్రదేశ్ అప్పులు నాలుగు లక్షల కోట్లని లోక్‌సభలో ఇచ్చిన గణాంకాల్లో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారని వివరించారు. కేంద్రం లెక్కలకు, ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు దాదాపు నాలుగు లక్షల కోట్లకుపైగా తేడా ఉందని వివరించారు. తక్షణమే ఎపి పెండింగ్ బకాయిల లెక్కింపులు తదితర వివరాలపై శ్వేతపత్రం ప్రకటించాలని రామకృష్ణ కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆక్వా రైతుల ఆందోళన

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఒకపక్క వైరస్, మరోపక్క ధరల పతనంతో తీవ్రంగా నష్టపోయిన తమను విద్యుత్ శాఖాధికారులు అధిక లోడు పేరుతో మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆక్వా రైతులు మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం పెదగరువు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో ఆక్వా రైతులు సుబ్బారావు, సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెలా ఛార్జీలు చెల్లిస్తున్నా అధిక లోడు పేరుతో విద్యుత్ అధికారులు భారీగా పెనాల్టీలు వేస్తున్నారని, తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బెంజిసర్కిల్ బ్రాంచి, విజయవాడ. Tel : 0866-2472608 Mob :6304906602

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 05-01-2023, గురువారం, సా॥ 3.00 గం.ల నుండి 4.00 గం.ల మధ్య బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును.** వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవ్వరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. నెం.	ఖాతా నెంబరు	పేరు / చిరునామా	బరువు గ్రా॥లో	బకాయి రూ॥
1	5132005446	శ్రీ బొల్లెద్దుల శ్రీనివాస్, తండ్రి : శ్రీ సిద్ధేశ్వరరావు, డి.నెం. 4/181, రాజుగారి వీధి, రామవరప్పాడు, విజయవాడ - 521 108	32.50	49,500/-

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు **రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. **2)** వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. **3)** ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు లను కాపీలను సమకూర్చవలెను.

తేది : 20-12-2022 — అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచి: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

అనుబంధం-4 (రూల్-8(1)చూడండి)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9తో చదువబడే & సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 16.09.2022 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారును **రుణ ఖాతా నం.లు 14312846లో 1. లక్ష్మి వేంకటేశ్వర బ్యాంగిల్ వర్క్స్**, డోర్ నం.11-49/1-2, రాధిక కాంప్లెక్స్ ఎదురుగా, జండ లైన్ శివాలయం స్ట్రీట్, విజయవాడ హెచ్‌ఓ-520001, ఆం.ప్ర. **2. కొత్తూర్తి సోమ శేఖర్ (మరణించారు) ఆషా జ్యోతి కొత్తూర్తి (చట్టబద్ధ వారసులు)**, 76-8/1-39/2, లలిత నగర్, భవానిపురం, కామకోటి నగర్, విజయవాడ-520012 ఆం.ప్ర., **3. ఆషా జ్యోతి కొత్తుర్తి**, డోర్ నం.76-8/1-39/2, లలిత నగర్, భవానిపురం, కామకోటి నగర్, విఎంసి రెవెన్యూ వార్డు 27, విజయవాడ-520012, ఆం.ప్ర. **4. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ (మరణించారు) కొతుర్తి మహాలక్ష్మి (చట్టబద్ధ వారసులు)** డోర్ నం.76-8/1-39/2, లలిత నగర్, భవానిపురం, కామకోటి నగర్, విఎంసి రెవెన్యూ వార్డు 27, విజయవాడ-520012, ఆం.ప్ర. **5. కోతుర్తి మహాలక్ష్మి**, డోర్ నం.76-8/1-39/2, లలిత నగర్, భవానిపురం, కామకోటి నగర్, విఎంసి రెవెన్యూ వార్డు 27, విజయవాడ-520012, ఆం.ప్ర. అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన 12.09.2022 నాటికి మొత్తాలు **రూ.26,30,570/- (రూపాయలు ఇరువై ఆరు లక్షల ముప్పై వేల ఐదు వందల డెబ్బై మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారుకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు రూల్ 8&9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **19 డిసెంబర్, 2022న స్వాధీనపరచుకున్నారు.**
ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు** 12.09.2022 నాటికి మొత్తాలు **రూ.26,30,570/- (రూపాయలు ఇరువై ఆరు లక్షల ముప్పై వేల ఐదు వందల డెబ్బై మాత్రమే)**లను మరియు దానిపై వడ్డీ& చార్జీలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలను శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ: ది సెక్యూరిటీస్-1 యొక్క షెడ్యూలు.
ఎస్ఆర్‌ఓ విజయవాడ, కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, భవానిపురం, లలితానగర్ వద్ద ఆర్.ఎస్.నం.76/4, డోర్ నం.76-8/1-39(2), విస్తీర్ణం 75.62చ.గ.లు గల ఆస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: మునిపర్తి మురళి మోహన్, దక్షిణం: ముప్పిరి కుటుంబ రావు, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: రెవెన్యూ సర్వే నం.75.

తేది: 19.12.2022 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కత్తితో వైసిపి నేత

మాచర్ల ఘటనపై వీడియో విడుదల చేసిన యరపతినేని

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు జిల్లా మాచర్లలో వైసిపి కార్యకర్త చల్లా మోహన్ కత్తులతో స్వైరవిహారం చేస్తున్న వీడియోను టిడిపి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను హత్య చేయడానికి టిడిపి మాచర్ల ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు పలువురు ఆ పార్టీ నాయకులు ప్రయత్నించారని పోలీసులకు ఫిర్యాదు చేసిన చల్లా మోహన్ ఈ ఘర్షణలకు ఆద్యుడని ఆరోపించారు. బ్రహ్మారెడ్డిని చంపడానికి కత్తితో వచ్చిన చల్లా మోహన్ పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు చేసి టిడిపి నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేయించారని, ఈ తంతంగం వెనుక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు ఉన్నారని విమర్శించారు. ఈ వీడియో ఆధారంగా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే తాము హైకోర్టును ఆశ్రయించి వైసిపి నాయకులతో పాటు పోలీసు అధికారులపైనా చర్యలు తీసుకోవాలని కోరనున్నామని తెలిపారు. మాచర్లలో ఘర్షణలకు ముందు చల్లా మోహన్ చేత్తో కత్తిపట్టుకుని గాల్లోకి ఊపుతూ ఒక ప్రదేశంలో కూర్చొని ఉండడం, ఆయన సన్నిహితుడు ఆహార పానీయాలు అందిస్తుండడం ఈ వీడియోలో ఉంది.

చివరి దశలో'రైల్వే కోచ్'

పరిశీలించిన రైల్వే జిఎం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలులో నిర్మిస్తున్న రైల్వే కోచ్ చివరి దశలో ఉందని, గూడ్స్‌షెడ్ కోసం దూపాడు స్టేషన్‌ను పరిశీలిస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. సంవత్సరాంతపు తనిఖీల్లో భాగంగా ఆయన మంగళవారం కర్నూలు రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేశారు. ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించారు. రైల్వే ప్రమాదాల నివారణకు కనుగొన్న నూతన పద్ధతులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అందులో ఏర్పాటు చేసిన అంశాల గురించి తెలుసుకున్నారు. అనంతరం చిన్న పిల్లల కోసం సిద్ధం చేసిన కిడ్స్‌పార్క్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్నూలు రైల్వే స్టేషన్‌లో గత రెండేళ్లుగా పలు అభివృద్ధి పనులు చేపట్టి స్టేషన్‌ను సౌకర్యవంతంగా తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుతం కర్నూలు రైల్వే స్టేషన్ ముఖ చిత్రమే మారిపోయిందని తెలిపారు. సంవత్సరంలో ఒకసారి డివిజన్‌ను తనిఖీ చేసే కార్యక్రమంలో భాగంగా కర్నూలు కు వచ్చామన్నారు. ఆయన వెంట ఎజిఎం అమిత్ గోయల్, హైదరాబాద్ డివిజన్ డిఆర్‌ఎం శరత్ చంద్రయాన్, వివిధ విభాగాపు అధికారులు, కర్నూలు రైల్వే స్టేషన్ మేనేజర్ నాగేంద్ర ఉన్నారు.

గురుకుల పాఠశాలలో మత్తు మందు సరఫరా

డిప్యూటీ డిఇఒ విచారణ

ప్రజాశక్తి-పర్చూరు (బాపట్ల జిల్లా)

బాపట్ల జిల్లా పర్చూరులోని సాంఘిక సంక్షేమ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు మత్తు మందుకు బానిసలవుతున్న విషయం మంగళవారం మరోసారి వెలుగులోకి వచ్చింది. గతంలో అక్కడ పనిచేసిన వాచ్‌మెన్ చీరాల నుండి సిగరెట్లు, గంజాయి, మత్తుమందును తెచ్చి విద్యార్థులకు అలవాటు చేశాడు. దీంతో పాఠశాలలో సగానికిపైగా విద్యార్థులు మత్తు మందుకు బానిసలయ్యారు. కొందరు సీనియర్ విద్యార్థులు గంజాయి తాగుతుండడాన్ని ఓ విద్యార్థి గమనించి ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో సదరు విద్యార్థినిని సీనియర్లు చితకబాదారు. దీనికి సంబంధించిన ఒక పాత వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో డిప్యూటీ డిఇఒ ఎ.కిరణ్‌కుమార్ సాంఘిక సంక్షేమ పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. అక్కడున్న విద్యార్థులను విచారించారు. ఇప్పటికీ పాఠశాలలో మద్యం సరఫరా అవుతుందని పదోతరగతి విద్యార్థి చెప్పడంతో అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పాఠశాల పక్కనే తాగి పడేసిన ఖాళీ మద్యం సీసాలు కూడా పడి ఉండడంతో అవాక్కయ్యారు. ఈ ఘటనపై ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోకి మందు సరఫరాను కట్టడి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని డిప్యూటీ డిఇఒ తెలిపారు.

సోదాలు ఆపాలంటూ హైకోర్టుకు మార్గదర్శి

ప్రజాశక్తి, అమరావతి

మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సోదాలు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. సోదాల పేరుతో తమ సంస్థపై చర్యలు తీసుకోకుండా అధికారులకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది, ఈ మేరకు మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు దాఖలు చేసిన రిట్‌ను మంగళవారం జస్టిస్ డి.రమేష్ విచారణ జరిపారు. మార్గదర్శి లాయర్ ఎంఆర్‌కే చక్రవర్తి వాదిస్తూ సీనియర్ లాయర్ వస్తారని, విచారణను వాయిదా వేయాలని కోరారు. మధ్యాహ్నం సీనియర్ అడ్వొకేట్ బి.ఆదినారాయణరావు వాదించేందుకు లేవగానే నాట్ బిఫోర్ మి (ఆ లాయర్ వాదించే కేసుల్ని విచారించను) అని జడ్జి చెప్పారు. ఇందుకు కారణం తెలియజేయలేదు. బుధవారం జరిగే కేసుల విచారణ లిస్ట్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీకి జడ్జి ఆదేశాలిచ్చారు.

జువైనల్ జస్టిస్ కమిషన్ సర్క్యులర్‌ను రద్దు చేయాలి

విద్యార్థి, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్

సర్క్యులర్ ప్రతుల దహనం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం (ఏలూరు జిల్లా)

గిరిజన విద్యా సంస్థల్లోకి విద్యార్థి, ప్రజాసంఘాలు, దాతలు స్వచ్ఛంద సంస్థలు ఎవరూ రాకూడదని జువైనల్ జస్టిస్ కమిషన్ ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థి, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెంలో విద్యార్థి, గిరిజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎపి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కారం రాఘవ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యా సంస్థల్లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థి, ప్రజా సంఘాలు రావొద్దనడంలో ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నెలలో మొదటి ఆదివారం తల్లిదండ్రులు రావాలని కమిషన్ సూచించడం మానవ హక్కులను కాలరాసేలా ఉందన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలోనే తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడాలనడం సరికాదని తెలిపారు. 2018 నాటి మెనూనే ఇప్పటికీ విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. వసతి గృహాల్లో పర్మినెంట్ వార్డెన్లు లేరని, ప్రతి సంవత్సరం డిప్యూటేషన్ పద్ధతిలో టీచర్లు విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎంలను నియమించాలని డిమాండ్ చేశారు. జువైనల్ జస్టిస్ కమిషన్ సర్క్యులర్ రద్దు కోసం ఈ నెల 28న ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట జువైనల్ జస్టిస్ కమిషన్ సర్క్యులర్‌ను దహనం చేశారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు కారం భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, ఆదివాసీ మహాసభ, పివైఎల్, సిఐటియు నేతలు పాల్గొన్నారు.

సర్క్యులర్ ప్రతులను దహనం చేస్తున్న నేతలు

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచి: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

అనుబంధం-4 (రూల్-8(1)చూడండి)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9తో చదువబడే & సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 16.09.2022 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారును **రుణ ఖాతా నం.లు 9894356, 16303634లో 1. శ్రీ వెనిగల్ల రామస్వామి జ్యూలర్స్**, డోర్ నం.3-262, షరాఫ్‌బజార్, మంగళగిరి, గుంటూరు, ఆం.ప్ర.-522503, **2. కస్తూరి వెనిగల్లా**, డోర్ నం.3-262, షరాఫ్‌బజార్, మంగళగిరి, గుంటూరు, ఆం.ప్ర.-522503, అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన 12.09.2022 నాటికి మొత్తాలు **రూ.61,17,567/- (రూపాయలు అరవై ఒక లక్షల పదిహేడు వేల ఐదు వందల అరవై ఏడు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారుకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు రూల్ 8&9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **19 డిసెంబర్, 2022న స్వాధీనపరచుకున్నారు.**
ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు** 12.09.2022 నాటికి మొత్తాలు **రూ.61,17,567/- (రూపాయలు అరవై ఒక లక్షల పదిహేడు వేల ఐదు వందల అరవై ఏడు మాత్రమే)**లను మరియు దానిపై వడ్డీ& చార్జీలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలను శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ: ది సెక్యూరిటీస్-1 యొక్క షెడ్యూలు.
మంగళగిరి సబ్-రిజిస్ట్రీ (ఆస్తి పత్రం నం.1208/2012 ఆధారంగా కవరుచేయబడినది), మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి గ్రామం వద్దగల మున్సిపల్ వార్డు నం.3, డోర్ నం.3-262, విస్తీర్ణం 23.3 చ.గ.లు డోర్ నం.235.
ది సెక్యూరిటీస్-2 యొక్క షెడ్యూలు.
ఐటెం నం.2: (ఆస్తి డాక్యుమెంట్ నం.287/2011 ఆధారంగా కవరుచేయబడినది) ఉత్తరం: 7.11అ.ల ఈ ఆస్తి యొక్క ప్రహారీగోడ, దక్షిణం: 7.7అ.ల మున్సిపల్ బజార్, తూర్పు: వి. రమేష్ 27.3అ.ల ఆస్తి, పడమర: 26.9అ.ల ఉమ్మడి గోడ.

తేది: 19.12.2022 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మంగళగిరి — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS — Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్థు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064. సెల్ : 76250 79146
ఈ-మెయిల్ : guntur@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.5,65,909/- (అక్షరాల ఐదు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు : శ్రీ ఇమ్మడి పూర్ణ చంద్ & శ్రీ ఇమ్మడి దుర్గా ప్రసాద్** వార్లను కోరుతూ **తేది.14.10.2022 న డిమాండ్ నోటీసు** జారీచేశారు.
ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.16.12.2022** న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.5,65,909/-** మరియు వడ్డీ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు
పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, సాయి బాబా గుడి దగ్గర, డి.నెం.39/1, 42/బి, 44, ఇస్సాపాలెం గ్రామపంచాయితీ ఏరియా, ప్లాటు నెం.16, మొత్తము 363-88 చ॥గ॥లు లేదా 304.24 చ॥మీ॥లు విస్తీర్ణం స్థలము అందుగల **"సాయి కృష్ణ టవర్స్"** అను పేరుతో ఉన్న అపార్టుమెంటు నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ఫ్లాట్ నెం.102. అపార్ట్‌మెంట్ నకు **హద్దులు : తూర్పు:** ప్లాటు నెం.20, **దక్షిణం :** ప్లాటు నెం.17, **పడమర:** 25 అడుగుల వెడల్పు గల రోడ్, **ఉత్తరం :** 30 అడుగుల వెడల్పు గల రోడ్.
పైన చెప్పబడిన **"సాయి కృష్ణ టవర్స్"** అపార్టుమెంటు లోని అవిభాజ్యమై మరియు నిర్దిష్టపరచని వాటా 12-00 చ॥గ॥ లేదా 10-03 చ॥మీ॥లు విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.102, ఇస్సాపాలెం గ్రామ పంచాయితీ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో గల 550 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతోపాటు సాధారణ అనుభోక్త హక్కులు కలిగియున్న ఫ్లాట్ నెం.102 నకు. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.103.

తేది : 20.12.2022 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచి: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

అనుబంధం-4 (రూల్-8(1)చూడండి)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9తో చదువబడే & సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 16.09.2022 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారును **రుణ ఖాతా నం.లు 14003285, 2285498లో 1. విజయ కృష్ణ నావల్టీస్**, డోర్ నం: జి6 & 31, చిత్తూరి కాంప్లెక్స్, పు లిపాటివారి వీధి, విజయవాడ హెచ్‌ఓ-520001, ఆం.ప్ర., **2. ఎం. రామ సుభ (మరణించిన వారి చట్టబద్ధ వారసులు) (ఎ) మంత్రాల వెంకట సాయికృష్ణ (మరణించారు)**, ఫ్లాట్ నం.1011, బ్లాక్: 10, ఆకాష్ అపార్టుమెంట్స్, విజయవాడ-520003, ఆం.ప్ర. **(బి) మంత్రాల వరసాయి లక్ష్మి (చట్టబద్ధ వారసులు)**, ఫ్లాట్ నం.1011, బ్లాక్: 10, ఆకాష్ అపార్టుమెంట్స్, విజయవాడ-520003, ఆం.ప్ర. **మరియు (ఎ) మంత్రాల వెంకట సాయికృష్ణ (మరణించారు)**, ఫ్లాట్ నం.844, 8వ బ్లాక్, 5వ అంతస్తు, ఆకాష్ అపార్టుమెంట్స్, కేదరేశ్వరపేట్, విజయవాడ-520003, ఆం.ప్ర. **(బి) మంత్రాల వరసాయి లక్ష్మి (చట్టబద్ధ వారసులు)**, ఫ్లాట్ నం.844, 8వ బ్లాక్, 5వ అంతస్తు, ఆకాష్ అపార్టుమెంట్స్, కేదరేశ్వరపేట్, విజయవాడ-520003, ఆం.ప్ర. **3. మంత్రాల శ్రీనువాసులు (మరిణించారు వారి చట్టబద్ధ వారసులు) (ఎ) మంత్రాల వెంకట సాయికృష్ణ (మరణించారు)**, ఫ్లాట్ నం.1011, బ్లాక్: 10, ఆకాష్ అపార్టుమెంట్స్, విజయవాడ-520003, ఆం.ప్ర. **(బి) మంత్రాల వరసాయి లక్ష్మి (చట్టబద్ధ వారసులు)**, ఫ్లాట్ నం.1011, బ్లాక్: 10, ఆకాష్ అపార్టుమెంట్స్, విజయవాడ-520003, ఆం.ప్ర. **మరియు (ఎ) మంత్రాల వెంకట సాయికృష్ణ (మరణించారు)**, ఫ్లాట్ నం.844, 8వ బ్లాక్, 5వ అంతస్తు, ఆకాష్ అపార్టుమెంట్స్, కేదరేశ్వరపేట్, విజయవాడ-520003, ఆం.ప్ర. **(బి) మంత్రాల వరసాయి లక్ష్మి (చట్టబద్ధ వారసులు)**, ఫ్లాట్ నం.844, 8వ బ్లాక్, 5వ అంతస్తు, ఆకాష్ అపార్టుమెంట్స్, కేదరేశ్వరపేట్, విజయవాడ-520003, ఆం.ప్ర. అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన 12.09.2022 నాటికి మొత్తాలు **రూ.57,58,717/- (రూపాయలు యాభై ఏడు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల పదిహేడు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారుకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు రూల్ 8&9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **19 డిసెంబర్, 2022న స్వాధీనపరచుకున్నారు.**
ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు** 12.09.2022 నాటికి మొత్తాలు **రూ.57,58,717/- (రూపాయలు యాభై ఏడు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల పదిహేడు మాత్రమే)**లను మరియు దానిపై వడ్డీ& చార్జీలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలను శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ: ది సెక్యూరిటీస్-1 యొక్క షెడ్యూలు.
కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, భవన నారాయణ వీధి & పులిపాటి వారి వీధి కార్నర్, మున్సిపల్ వార్డు నం.11, రెవెన్యూ వార్డు నం.7, బ్లాక్ నం.3, ఎన్.టి.ఎస్.నం.114, అసెస్మెంట్ నం.8807, కొత్త అసెస్మెంట్ నం.60949, డోర్ నం.11-40-1, సరిహద్దులు దిగువ విధంగా:
ఉత్తరం: పులిపాటి వారి వీధిగా పిలువబడు మున్సిపల్ రోడ్డు, దక్షిణం: జంగాల సీతా రామ చంద్ర మౌలిశ్వర రావు & ఇతరుల ఆస్తి, తూర్పు: పకీర్ టెక్కర్ లైన్, పడమర: భువన నారాయణ వీధిగా పిలువబడు మున్సిపల్ రోడ్డు.
ఈ నాలుగు సరిహద్దుల్లో 8.32చ.గ.లు లేదా 6.957చ.మీ.ల సైటు యొక్క విడదీయలేని ఉమ్మడి వాటాలో సైటు 2645చ.గ.లు, 2211.48చ.మీ. సైటు విస్తీర్ణం.
ది సెక్యూరిటీస్-2 యొక్క షెడ్యూలు.
పై 1వ ఐటెంలో అన్ని అసిమెంట్ హక్కులుతో మరియు అన్ని ఉమ్మడి సదుపాయాలతో మరియు ఇతర తోటి యజమానులతోపాటు వాటర్ డ్రైనేజి, మెట్లులో ఉమ్మడి హక్కులతో షాపు యొక్క 242చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఏదైతే గ్రౌండ్ ఫ్లోర్, షాపు నం.6లో చిత్తూరి కాంప్లెక్స్ పేరు మరియు స్టైల్ క్రింద నిర్మాణం నిర్మించబడినది **సరిహద్దులు:** ఉత్తరం: 8.0అ.ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: షాపు నం.31, తూర్పు: షాపు నం.5, పడమర: షాపు నం.7.
ది సెక్యూరిటీస్-3 యొక్క షెడ్యూలు.
కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, భవన నారాయణ వీధి మరియు పులిపాటి వారి వీధి కార్నర్‌లో మున్సిపల్ వార్డు నం.11, రెవెన్యూ వార్డు నం.7, బ్లాక్ నం.3, ఎన్.టి.ఎస్.నం.114, అసెస్మెంట్ నం.8807, కొత్త అసెస్మెంట్ నం.60949, డోర్ నం.11-40-1.
సరిహద్దులు: పులిపాటి వారి వీధిగా పిలువబడు మున్సిపల్ రోడ్డు, దక్షిణం: జంగాల సీతా రామ చంద్ర మౌలిశ్వర రావు & ఇతరుల ఆస్తి, తూర్పు: పకీర్ టెక్కర్ లైన్, పడమర: భువన నారాయణ వీధిగా పిలువబడు మున్సిపల్ రోడ్డు.
ఈ నాలుగు సరిహద్దుల్లో 4.15చ.గ.లు లేదా 3.46చ.మీ.ల సైటు యొక్క విడదీయలేని ఉమ్మడి వాటాలో సైటు 2645చ.గ.లు, 2211.48చ.మీ. సైటు విస్తీర్ణం.
ది సెక్యూరిటీస్-4 యొక్క షెడ్యూలు.
పై 1వ ఐటెంలో అన్ని అసిమెంట్ హక్కులుతో మరియు అన్ని ఉమ్మడి సదుపాయాలతో మరియు ఇతర తోటి యజమానులతోపాటు వాటర్ డ్రైనేజి, మెట్లులో ఉమ్మడి హక్కులతో షాపు యొక్క 121చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఏదైతే పై నాలుగు సరిహద్దుల మధ్యలో: ఏదైతే గ్రౌండ్ ఫ్లోర్, షాపు నం.31లో చిత్తూరి కాంప్లెక్స్ పేరు మరియు స్టైల్ క్రింద నిర్మాణం నిర్మించబడినది **సరిహద్దులు:** ఉత్తరం: షాపు నం.6, దక్షిణం: ఉమ్మడి దారి, తూర్పు: షాపు నం.32, పడమర: షాపు నం.30.

తేది: 19.12.2022 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

సంపాదకీయం

క్రీడా స్ఫూర్తికి సెల్యూట్

2022 ఫిఫా వరల్డ్ కప్ క్రీడా స్ఫూర్తికి, సమిష్టి పోరాట విజయానికి సంకేతంగా నిలిచింది. ప్రపంచ విజేతగా అర్జెంటీనాను నిలిపింది. ఆ దేశ 36 ఏళ్ల కలను సాకారం చేయడంలో 35 ఏళ్ల కెప్టెన్ లియోనెల్ అండ్రస్ మెస్సీ కీలక పాత్ర పోషించాడు. మూడోసారి ఆ జట్టును జగజ్జేతగా నిలిపాడు. దిగ్గజ క్రీడాకారులు మారడోనా, పీలే సరసన స్థానం సంపాదించాడు. 96 ఏళ్ల ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఫుట్‌బాల్ (ఫిఫా) ప్రపంచకప్ చరిత్రలో మునుపెన్నడూ లేని మెరుపులు, ఉత్కంఠల నడుమ చివరి వరకూ వీక్షకులను కట్టిపడేసిన వరల్డ్ కప్‌గా చిరకాలం నిలిచిపోతుంది. గ్రూపు దశలో తొలిమ్యాచ్‌లోనే పసికూన సౌదీ అరేబియా చేతిలో ఓడినా, అర్జెంటీనా జట్టు సారథి మెస్సీ సమిష్టిగా చివరి వరకూ పోరాడేలా జట్టుకు స్ఫూర్తినిచ్చాడు. 2014 ప్రపంచకప్‌లో ఫైనల్స్‌కు చేర్చిన మెస్సీ, ఈ ఫిఫాలో తొలి ఓటమి తరువాత అన్ని జట్లపై అద్భుత విజయాలు సాధించడంలో కీలకపాత్ర పోషించి, తన వ్యూహంతో ఫైనల్‌లో గెలిపించాడు. ఈ టోర్నీలో మొత్తం ఏడు గోల్స్ కొట్టిన మెస్సీ, మరో నాలుగు గోల్స్‌కు సహాయకారిగా ఉండి, గోల్డెన్ బాల్ అవార్డును సాధించాడు. నాకౌట్ దశలో ప్రతి మ్యాచ్‌లోనూ గోల్ సాధించిన క్రీడాకారునిగా మరో రికార్డు నెలకొల్పాడు. ఐదు వరల్డ్ కప్‌లలో ఆడిన, గత వరల్డ్‌కప్‌లో అత్యధికంగా 26 మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా, అండర్-20 ప్రపంచకప్, ఒలింపిక్ గోల్డ్, కోపా అమెరికా, ఫిఫా ప్రపంచకప్ అందుకున్న ఏకైక కెప్టెన్‌గా రికార్డుల కెక్కాడు. 2022 సీజన్‌లో మొత్తంగా 29 మ్యాచుల్లో మెస్సీ 24 గోల్స్, 23 సార్లు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌లను అందుకున్నాడు. ఇక ఈ ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన ఫ్రాన్స్ జట్టులో ఆటగాళ్లంతా ఒక ఎత్తయితే 23 ఏళ్ల ఎంబపే ఒక్కడే మరో ఎత్తు. ఏకపక్షంగా సాగుతున్న ఫిఫా ఫైనల్ మ్యాచ్‌ను ఉత్కంఠభరితంగా మార్చి, హ్యాట్రిక్ గోల్స్‌తో ఆటను పెనాల్టీ షూటవుట్ల దాకా తీసుకొచ్చాడు. ఏకంగా ఎనిమిది గోల్స్ చేసి, గోల్డెన్ బూట్‌ను సాధించాడు. ఫ్రాన్స్‌కు వలస వచ్చి స్థిరపడిన ఆటగాళ్లతో కూడిన ఆ జట్టు కూడా సమిష్టిగా పోరాడి, మంచి ప్రతిభ చూపడం అభినందనీయం.

పశ్చిమ దేశాలు విషం కక్కినా, అన్ని సవాళ్లను అధిగమించి ఆసియా ఖండంలోని ఖతర్ ఫుట్‌బాల్ ప్రపంచకప్‌ను గొప్పగా మార్చింది. మన రాష్ట్రంలో ఒక జిల్లా జనాభా అంత కూడా లేని ఈ దేశం ఇంత గొప్పగా నిలవడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ప్రజలు వీక్షించే క్రీడగా, ప్రైజ్ మనీలో, గుర్తింపులో తొలిస్థానం ఫిఫాదే. మనదేశంలోసైతం టివిలతోపాటు యాప్‌ల ద్వారా 11 కోట్లమంది వీక్షించారంటే ఫిఫాకి ఉన్న క్రేజ్‌ను అర్థం చేసుకోవచ్చు. 35 లక్షల మంది ప్రత్యక్షంగా వీక్షించారని అంచనా. మొరాకో సెమీఫైనల్‌కు చేరిన తొలి ఆఫ్రికన్ జట్టుగా నిలిచింది. సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, జపాన్ వంటి ఆసియా జట్లు మంచి పోరాట పటిమను ప్రదర్శించాయి. అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా 2026లో నిర్వహించే ఫిఫా వరల్డ్ కప్‌లో 48 దేశాలు ఆడనున్నాయి. ఖతార్‌లో 32 దేశాలు పోటీపడగా, వచ్చే ప్రపంచకప్‌లో 16 దేశాలు అధికం. ఇప్పటివరకూ ఫిఫా కప్‌ను ఎక్కువసార్లు గెలిచిన దేశం బ్రెజిల్.

1950-60లలో రెండుసార్లు ఆసియా ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా నిలిచి, ఆసియాలోనే మంచి జట్టుగా గుర్తింపు పొంది, అనేక విజయాలను సాధించిన భారత్ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారింది. భారత్ ప్రస్తుత ర్యాంక్ 106. ప్రపంచకప్‌లో ఆసియా నుంచి జరిగే అర్హత పోటీల్లో భారత్ జట్టు ఏమాత్రం పోటీనివ్వలేకపోతోంది. రాజకీయ జోక్యం ఎక్కువ కావడం, గుత్తాధిపత్యం తదితరాలతో జాతీయ సమాఖ్య ఇటీవల ఫిఫా నుంచి నిషేధానికి గురై, ఆ తరువాత మళ్లీ తేరుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికైనా నిర్లక్ష్యం మాని పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలి. బడ్జెట్‌లో అందుకు తగినవిధంగా నిధులు కేటాయించాలి. ఉన్న మైదానాలను కూడా ప్రైవేటువారికి అప్పగిస్తూ, పే అండ్ యూజ్ విధానాలను ప్రవేశపెట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా పునరాలోచించాలి. ఫిఫా వరల్డ్ కప్‌ను నిర్వహిస్తామని ఇటీవల ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ... అందులో విజయం సాధించే సత్తా ఉన్న క్రీడాకారులను తీర్చిదిద్దడంపై దృష్టి నిలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఫుట్ బాల్ లాంటి క్రీడల్లో మనం విశ్వవేదికలపై రాణించగలం.

మహనీయుల మాట

ప్రశ్నించనిదే సమాధానం దొరకదు
ప్రయత్నించనిదే విజయమూ దక్కదు
- అబ్రహం లింకన్

విశ్లేషణ

ప్రగతి పథంలో కేరళ

కేరళ ఆర్థిక వ్యవస్థ 2021-22 ఆర్థిక సంవత్సరానికి ప్రశంసనీయమైన వృద్ధిరేటు సాధించిందని జాతీయ గణాంకాల కార్యాలయ నివేదిక వెల్లడించింది. అంటే కరోనాకు ముందు సంవత్సరం 2018-19లోని వృద్ధిరేటుతో పోలిస్తే 14.4శాతం వృద్ధి రేటు పెరగడం కేరళ సంపూర్ణ సాఫల్యతకు మరింత సొబగులు అద్దాయి. రాష్ట్ర అభివృద్ధి పనితీరును ప్రముఖంగా ప్రస్తావించడానికి ఇక్కడ మరో కారణం కూడా వుంది. ఇదే కాలంలో మైనింగ్, క్వారీయింగ్ రంగాల తర్వాత రెండో అతిపెద్ద వృద్ధి చెందుతున్న ఉప రంగంగా తయారీ రంగం ఆవిర్భవించింది. గత కొన్నేళ్ళ కాలంలో మౌలిక వసతుల రంగంలో పెట్టుబడులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవలు ఈ పరిస్థితికి కారణంగా చెప్పవచ్చు. 2021-22లో రాష్ట్ర తలసరి ఆదాయం 12.5శాతం పెరగడాన్ని కూడా ఇక్కడ మనం గమనించాల్సి వుంది. 2020-21లో కేరళ స్థూల దేశీయోత్పత్తి రూ.7,99,571 కోట్లు నుండి 2021-22లో రూ.9,01,998కోట్లకు పెరిగింది (ప్రస్తుత ధరల వద్ద). రెండుసార్లు బీభత్సంగా వచ్చిన వరదలు, కోవిడ్ మహమ్మారి తర్వాత ఎదుర్కొన్న ఆర్థిక మాంద్యం నుండి రాష్ట్రం బయటపడిందనడాన్ని ఇది సూచిస్తోంది. అభివృద్ధి రంగంలో కేరళ సాధించిన ఈ పురోగతి వెనుక గుర్తించాల్సిన కోణమేమిటంటే, అనేక రకాల ఎదురు దెబ్బల నుండి బయటపడేందుకు అటు జాతీయ, ఇటు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు పోరాడుతున్న నేపథ్యంలో కేరళ ఈ పరిస్థితిని సాధించడం విశేషం.

కె.ఎన్.బాలగోపాల్

అంతర్జాతీయ ఆర్థిక ప్రతిష్టంభన

అంక్టాడ్ (ఐక్యరాజ్య సమితి వాణిజ్య, అభివృద్ధి సంస్థ), డబ్ల్యుటిఒ (ప్రపంచ వాణిజ్య సంస్థ), ఐఎంఎఫ్ (అంతర్జాతీయ ద్రవ్య నిధి), ఒఇసిడి (ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ)వంటి పలు అంతర్జాతీయ సంస్థలు ఈ ఏడాది అక్టోబరులో విడుదల చేసిన నివేదికల్లో ఇచ్చిన అంచనాలు, విశ్లేషణ చూసినట్లైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇంకా ఆర్థిక మాంద్యం గుప్పెట్లో నలుగుతోందని, పరిస్థితి అధ్వాన్నంగా వుందని తెలుస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పర్యవసానాలు, కేంద్ర బ్యాంకులు పెంచిన వడ్డీరేట్లు, ఆకాశమే హద్దుగా పెరుగుతున్న ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం ఇవన్నీ కలిసి అంతర్జాతీయ వస్తు వాణిజ్యాన్ని 2023లో కేవలం ఒక శాతం మేర తగ్గిస్తాయని డబ్ల్యుటిఒ నివేదిక వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ ఇచ్చిన నివేదిక ప్రకారం, 2023లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కేవలం 2.7శాతం మాత్రమే వృద్ధి చెందుతుంది. 2021లో సాధించిన ఆరు శాతంతో పోలిస్తే, 2022 సంవత్సరానికి వృద్ధి అంచనాలు కూడా నిరాశజనకంగానే వున్నాయి. రాబోయే రెండు త్రైమాసికాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మూడోవంతు మేర క్షీణించగలదని ఆ నివేదిక పేర్కొంది. 2026వరకు అంతర్జాతీయ ఉత్పత్తి పరిస్థితులను మనం పరిగణనలోకి తీసుకున్నట్లైతే, 4లక్షల కోట్ల డాలర్ల మేరకు నష్టం వుండగలదని ఐఎంఎఫ్ పేర్కొంటోంది. ఆ రకంగా చూస్తే, 2001 తర్వాత ఇదే అత్యంత అధ్వానమైన ఆర్థిక పరిస్థితి కానుంది. అన్ని దేశాల్లోనూ వృద్ధి తగ్గుతుందని అంక్టాడ్ నివేదిక హెచ్చరిస్తోంది. 60శాతం తక్కువ ఆదాయ దేశాలు, 30శాతం వర్ధమాన దేశాలు రుణాల చెల్లింపులో డీఫాల్ట్ అవకాశాన్ని ఎదుర్కొంటున్నాయి, ఇది సామాజిక అశాంతికి, అభద్రతకు దారి తీస్తుంది. 2022, 2023 సంవత్సరాలకు అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి రేట్లు వరుసగా 3.1శాతం, 2.3శాతం వుంటాయని ఒఇసిడి అంచనా. 1970 తర్వాత అతిపెద్దదైన రీతిలో ఇంధన సంక్షోభాన్ని, ధరల పెరుగుదలను ప్రపంచం చూస్తోందని కూడా నివేదిక పేర్కొంది.

భారత్ పరిస్థితి

పరిస్థితులేమీ అంత ఆశాజనకంగా లేవన్న వాస్తవాన్ని భారత ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక సూచికలు పేర్కొంటున్నాయి. రూపాయి తన విలువను నిరంతరంగా కోల్పోతూనే వుంది. 2022 నవంబరు 24 నాటికి, రూపాయి మారకం రేటు డాలరుతో 81.71గా వుంది. గతేడాది కాలంలో రూపాయి విలువ 10 శాతం పడిపోయింది. వాణిజ్యం, కరెంట్ అకౌంట్ లోట్లు కూడా ఆందోళనకర రీతిలో పెరుగుతూనే వున్నాయి. దీంతో విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో పెద్ద లోటు కనిపిస్తోంది. 2022 అక్టోబరులో ఎగుమతులు 17శాతం తగ్గి 29.78 బిలియన్ల డాలర్లకు చేరాయి. ఆ నెలకు వాణిజ్య లోటు 26.91 బిలియన్ల డాలర్లుగా వుంది. ఆర్‌బిఐ చాలా తరచుగా రెపో రేట్ల పెంపు చర్యలు చేపట్టినప్పటికీ, ద్రవ్యోల్బణం అదుపులోకి రాలేదు. అక్టోబరు మాసంలో ద్రవ్యోల్బణం రేటు 6.77గా వుంది. గత 9మాసాలకు ఆర్‌బిఐ విధించిన గరిష్ట పరిమితి 6శాతానికి పైనే వుంటోంది. భారత్‌కు సంబంధించి పరిస్థితులంతా బాగుంటాయనే అంచనాలను అంతర్జాతీయ ఆర్థిక సూచికలు కూడా ఇవ్వలేదు. అంతర్జాతీయ ఆకలి సూచీలో మన స్థానం 107కి పడిపోయింది. దక్షిణాసియా దేశాల్లో చూసినట్లైతే యుద్ధంతో అతలాకుతలమయ్యే ఆఫ్ఘనిస్తాన్ మాత్రమే మనకన్నా వెనుకబడి వుంది. రువాండా (102), నైజీరియా (103), ఇథియోపియా(104), సూడాన్ (106) వంటి దేశాలు కూడా ర్యాంకింగ్ విషయంలో మనకన్నా ముందున్నాయి.

కేరళ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ

2018, 2019ల్లో వరుసగా వచ్చిన రెండు వరదల కారణంగా కేరళ క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంది. అందులో ఒకటి గత శతాబ్ద కాలంలో ఎన్నడూ లేని రీతిలో సంభవించిన జల ప్రళయం. ఆ తర్వాత పెద్ద నోట్ల ఉపసంహరణతో తలెత్తిన సంక్షోభం, కోవిడ్ కేసులు భారీగా విస్తరించడంతో ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. కానీ 12.8 శాతం వృద్ధి రేటును సాధించి కేరళ ఈ అనూహ్యమైన సంక్షోభాలన్నింటినీ విజయవంతంగా అధిగమించింది. ఈ విజయం ప్రత్యేక స్వభావాన్ని అర్థం చేసుకోవాలంటే, ఇతర రాష్ట్రాలు ముఖ్యంగా దేశంలో ఆర్థికంగా ముందంజలో వున్న రాష్ట్రాలతో పోల్చుకోవాల్సి వస్తుంది. 2019-20 సంవత్సరానికి విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గుజరాత్‌లో 39శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువు లేక, పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే సమయంలో కేరళలో ఆ సంఖ్య 23.4శాతంగా మాత్రమే వుంది. భారత దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ లేదు. గుజరాత్‌లో బాలల మరణాల సంఖ్య ప్రతి వెయ్యి జననాలకు 31.2గా వుంది. అదే సమయంలో కేరళలో కేవలం 4.4గా వుంది. మరే ఇతర ముఖ్యమైన సామాజికాభివృద్ధి సూచీలను పరిశీలించి చూసినా దేశంలోని మరే ఇతర రాష్ట్రాల కన్నా కేరళ కచ్చితంగా ముందుంటుంది.దినసరి వేతన కార్మికులకు వివిధ రాష్ట్రాల్లో చెల్లించే వేతనాలపై ఇండియన్ లేబర్ జర్నల్ నుండి సేకరించిన వివరాల ఆధారంగా ఆర్‌బిఐ ఇటీవల సిద్ధం చేసిన నివేదికలో గరిష్ట వేతనాలు ఇచ్చే రాష్ట్రంగా కేరళ నెంబర్ వన్ స్థానంలో వుంది. అదే సమయంలో గుజరాత్‌లో అందరికన్నా తక్కువ చెల్లిస్తున్నారు. అలాగే వ్యవసాయంలో, వ్యవసాయేతర రంగంలో, తయారీ రంగాల్లో కూడా వేతనాలను చూసినట్లైతే కేరళలోనే అత్యధికంగా వున్నాయి. కేరళలో వ్యవసాయ రంగ వేతనం రూ.726.8గా వుంది. ఇదే రంగంలో మెరుగైన వేతనాలు అందచేయడంలో జమ్మూ కాశ్మీర్ రెండో స్థానంలో వుంది. అక్కడ రూ.524.6 వేతనంగా చెల్లిస్తున్నారు. అలాగే తయారీ రంగంలో సగటు వేతనం చూసినట్లైతే దేశంలోనే అత్యధికంగా కేరళలో రూ737.7గా వుంది. ఇక్కడ కూడా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం రూ.519.8తో రెండో స్థానంలో వుంది. తమిళనాడులో వేతనం కేవలం రూ.478.6గా వుంది. ఇవన్నీ చూస్తుంటే, కేరళలో కొంతమేరకు సంపద సక్రమంగా పంపిణీ జరుగుతోందన్న వాస్తవం స్పష్టమవుతోంది. అయితే మిగిలిన రాష్ట్రాల్లో ఈ పరిస్థితి లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ (పిఎస్‌సి) ద్వారా ఉద్యోగార్థులకు ఉపాధి కల్పించడంలో మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే కేరళ రికార్డు ఉత్తమంగా వుంది. 2016-2021 కాలంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ హయాంలో, పబ్లిక్ సర్వీస్ కమిషనన్ ద్వారా 1,65,000 ఉద్యోగాలు ఇచ్చారు. ఎల్‌డిఎఫ్ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 2022 నవంబరు వరకు 37,840 పిఎస్‌సి నియామకాలు జరిగాయి. ఇదే కాలంలో, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు వేతన సవరణ కూడా అమలు చేశారు. కొట్టాయంలో వున్న హిందూస్తాన్ న్యూస్‌ప్రింట్ లిమిటెడ్‌ను మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినపుడు, రాష్ట్ర ప్రభుత్వం దాన్ని తన అధీనంలోకి తీసుకుంది. ఈ ఏడాది నవంబరు 1 నుండి ఆ సంస్థలో ఉత్పత్తిని కూడా ప్రారంభించింది. దానికి కేరళ పేపర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ అని పేరు కూడా మార్చారు. ఈ తరహాలో, కేంద్ర ప్రభుత్వం మూసివేయాలనుకుంటున్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడేందుకు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వివిధ రంగాల్లో అద్భుతమైన పనితీరు కనబరిచినందుకు కేరళ అనేక అవార్డులను గెలుచుకుంది. ఎక్కువమందికి ఉచిత వైద్య చికిత్సనందించినందుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఆరోగ్య మందాన్ బహుమతిని కేరళ గెలుచుకుంది. అలాగే ఇండియా టుడే న్యూస్ మేగజైన్ ఇచ్చిన అత్యంత సంతోషకరమైన రాష్ట్రం అవార్డును కూడా గెలుచుకుంది. వృద్ధుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వయోశ్రేష్ట అవార్డు, చిన్నారులకు పోషకాహార కార్యక్రమం కుదుంబశ్రీని అమలు చేసినందుకు గ్లెన్‌మార్క్ అవార్డు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అవార్డులు కేరళ స్వంతమయ్యాయి. కేరళ విజయవంతమైన అభివృద్ధి పంథాకు ఈ గుర్తింపులన్నీ తిరుగులేని సాక్ష్యాధారాలుగా నిలిచాయి.

దినసరి వేతన కార్మికులకు వివిధ రాష్ట్రాల్లో చెల్లించే వేతనాలపై ఇండియన్ లేబర్ జర్నల్ నుండి సేకరించిన వివరాల ఆధారంగా ఆర్‌బిఐ ఇటీవల సిద్ధం చేసిన నివేదికలో గరిష్ట వేతనాలు ఇచ్చే రాష్ట్రంగా కేరళ నెంబర్ వన్ స్థానంలో వుంది. అదే సమయంలో గుజరాత్‌లో అందరికన్నా తక్కువ చెల్లిస్తున్నారు. అలాగే వ్యవసాయంలో, వ్యవసాయేతర రంగంలో, తయారీ రంగాల్లో కూడా వేతనాలను చూసినట్లైతే కేరళలోనే అత్యధికంగా వున్నాయి. కేరళలో వ్యవసాయ రంగ వేతనం రూ.726.8గా వుంది. ఇదే రంగంలో మెరుగైన వేతనాలు అందచేయడంలో జమ్మూ కాశ్మీర్ రెండో స్థానంలో వుంది. అక్కడ రూ.524.6 వేతనంగా చెల్లిస్తున్నారు.

జాతీయ పరిస్థితులతో పోల్చినట్లైతే, కేరళ కొంత తక్కువ మేరనే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోంది. ఆగస్టు మాసానికి దేశవ్యాప్తంగా వినిమయ ధరల సూచీ 7శాతం పెరగగా, కేరళలో కేవలం 5.73శాతమే పెరిగింది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి, పటిష్టమైన ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సమర్ధవంతమైన చర్యలే ఇందుకు కారణం. రెండు భయంకరమైన వరదల కారణంగా జరిగిన విధ్వంసం నుండి కేరళను తిరిగి పునర్నిర్మించేందుకు రూపొందించిన ది రీబిల్డ్ కేరళ ప్రాజెక్టు, అలాగే కోవిడ్ వల్ల దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థకు మద్దతివ్వడానికి రూ.20వేల కోట్ల చొప్పున రెండు ప్యాకేజీలు, చిన్న పరిశ్రమలకు మద్దతును అందివ్వడం, కుటుంబాలకు ఉచిత ఆహార కిట్‌లు, సామాజిక భద్రతా పెన్షన్‌ను సకాలంలో, క్రమం తప్పక పంపిణీ చేయడం ఇవన్నీ కూడా కేరళ ప్రగతి పథంలో ముందుకు సాగేందుకు దోహదపడ్డాయి.

పన్ను ఆదాయాల నుండి రాష్ట్రానికి రావాల్సిన వాటాలో కోత విధించడం, జిఎస్‌టి నష్టపరిహారాన్ని ఎత్తివేయడం, ఏటికేడాది రెవిన్యూ లోటు గ్రాంట్‌ను తగ్గించడం, రుణాల పరిమితిని కుదించడం వంటి కేంద్ర ప్రభుత్వం తీసుకునే కొన్ని వివక్షాపూరితమైన చర్యల కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.25వేల కోట్ల మేరకు లోటు ఏర్పడినా దానితో నిమిత్తం లేకుండా కేరళ ఈ విజయాలన్నీ సాధించింది. కేరళ సాధించిన ఈ విజయాలన్నింటి వెనుక చారిత్రక, రాజకీయ కారణాలు వున్నాయి. రాష్ట్రం అమలు చేసిన ప్రత్యామ్నాయ విధానాల ఫలితంగా మానవ వికాస సూచికల్లో రాష్ట్రం అద్భుతమైన పనితీరు కనబరిచింది. సమగ్ర, సమాన అభివృద్ధి లక్ష్యంగా అనుసరించిన అభివృద్ధి దృక్పథం, ప్రజా ప్రాతినిధ్యంతో కూడిన పాలనా వ్యవస్థ ఈ రెండూ రాష్ట్రం విజయవంతంగా సాధించిన అభివృద్ధి ప్రయాణానికి గట్టి పునాదులుగా వున్నాయి. ప్రజలకు న్యాయం, మరింత మెరుగైన జీవితం ఇచ్చే లక్ష్యంతో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

(వ్యాసకర్త - కేరళ రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు)

★

కామెంట్

చైనాతో ఆర్థిక సంబంధాలపై అంతర్మథనం !

ఇటీవల మరోసారి చైనాను కట్టడి చేయాలని, దాని ఉత్పత్తులను బహిష్కరించాలని, లావాదేవీలను నిలిపివేయాలని మన దేశంలో, ప్రపంచంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చైనాతో సరిహద్దు ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌లోని యాంగ్సీ వద్ద డిసెంబరు తొమ్మిదో తేదీన రెండు దేశాల సైనికుల మధ్య జరిగిన తోపులాటను చైనా దాడిగా, దురాక్రమణగా చిత్రించిన మీడియా రాతలను చూస్తే.. మహేష్ బాబు 'అతడు' సినిమాలో బ్రహ్మానందం ఎంత వైన్ తాగితే అంత జ్ఞానం అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. ఇరుగు పొరుగు దేశాల మధ్య తలెత్తిన పొరపచ్చాలను మరింతగా రెచ్చగొట్టటమే దేశభక్తి అన్నట్లుగా ఉంది. ఈ సందర్భంగానే ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ చైనా నుంచి దిగుమతులను ఆపివేయకుండా ఎందుకు కొనసాగిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సంగతి తెలిసిందే. తగ్గేదేలే అన్నట్లుగా గాల్వన్ ఉదంతం తరువాత రికార్డు స్థాయిలో మన దేశం చైనా నుంచి దిగుమతులు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. గాల్వన్ ఉదంతంలో మరణించిన మన సైనికుల గురించి మనోభావాలను ముందుకు తెచ్చిన వారెవరో తెలిసిందే. ఆ తరువాత చైనా నుంచి దిగుమతులలో నరేంద్రమోడీ తన రికార్డులను తానే బద్దలు కొట్టారు. మోడీని పైకి తీసుకువచ్చిందీ, గద్దెమీద కూర్చోపెట్టింది సంఘపరివార్ అనీ, అది చైనా మీద గతంలో చేసిన వ్యతిరేక ప్రచారం, ఇప్పుడు పరోక్షంగా దాని సంస్థలన్నీ సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారం గురించి జగమెరిగినదే.

ఎం కోటేశ్వరరావు

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని అని కమ్యూనిస్టు సిద్ధాంతకర్తలు కారల్ మార్క్స్-ఎంగెల్స్ చెప్పక ముందే ధనం మూలం ఇదం జగత్ అని క్రీస్తు పూర్వం 375లో జన్మించినట్లు భావిస్తున్న చాణుక్యుడు తన అర్ధ శాస్త్రంలో చెప్పాడు అంటే అది అంతకు ముందే ప్రాచుర్యంలోకి వచ్చి ఉండాలి.

చైనాతో విడగొట్టుకుంటే ప్రపంచం భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని జర్మనీ మేధో సంస్థ షిల్లర్ ఇనిస్టిట్యూట్ ఛైర్‌పర్సన్ హెల్గా జెప్ లా రోచీ చెప్పారు. రెండు రోజుల క్రితం అమె చైనా వార్తా సంస్థ సిన్హువాతో మాట్లాడుతూ చైనాతో సంబంధాల విస్తరణ, కొనసాగింపు జర్మనీ ప్రయోజనాల కోసమే అని చెప్పారు. చైనాతో విడగొట్టుకోవాలనటం భౌగోళిక రాజనీతి ఎత్తుగడ అని, దానితో విడగొట్టుకోవటం జర్మనీకి ఆర్థిక ఆత్మహత్యతో సమానమని రోచీ వర్ణించారు. చైనాతో వాణిజ్య పోరుకు దిగితే ఆటోమోటివ్ పరిశ్రమ పెద్ద ఎత్తున నష్టపడుతుందని ఒక సంస్థ వేసిన అంచనాను రోచీ ఉటంకించారు. అమెరికా భౌగోళిక రాజనీతి క్రీడలో సేవకురాలిగా ఉండటం కంటే స్వంత ప్రయోజనాల పరిరక్షణకు నిలబడాల్సిన స్థితికి జర్మనీ చేరిందని అన్నారు. విడగొట్టుకోవాలని కోరుతున్నది కేవలం కొన్ని దేశాలు మాత్రమేనని 120కి పైగా దేశాలు, ప్రాంతాలు చైనాతో సహకరించటానికి సుముఖంగా ఉన్నట్లు ఆమె చెప్పారు.

అమెరికా ఇటీవలి కాలంలో తైవాన్‌ను అడ్డం పెట్టుకొని చైనాను సాధించాలని చూస్తున్న సంగతి తెలిసిందే. తైవాన్ మీద చైనాను రెచ్చగొడితే , సంబంధాలు దిగజారితే, జో బైడెన్ ప్రకటించినట్లు అమెరికా నేరుగా జోక్యం చేసుకుంటే జరిగే పర్యవసానాలు, ప్రపంచానికి జరిగే అర్థిక నష్టం గురించి గురించి కొందరు విశ్లేషణలు చేస్తున్నారు. రష్యాకు పక్కలో బల్లెం మాదిరిగా ఉక్రెయిన్ను నిలిపేందుకు అమెరికా చూసింది, అదే మాదిరి తైవాన్‌ను స్వతంత్ర దేశంగా మార్చి చైనా పక్కలో చేరాలని చూస్తున్నది. ఉక్రెయిన్‌పై 2022 ఫిబ్రవరి 24న రష్యా తన భద్రతకోసం ప్రారంభించిన సైనిక చర్య ప్రపంచానికి తెచ్చిన ఆర్థిక ఇబ్బందులు తెలిసినవే. ఇప్పటికిప్పుడు ఒక వేళ అమెరికా గనుక తైవాన్ ప్రాంతంలో చిచ్చు పెడితే, దాన్ని వమ్ము చేసేందుకు రంగంలోకి దిగిన చైనా ఒక వేళ దిగ్బంధనానికి పూనుకుంటే అన్న కోణంలో చూస్తే... తైవాన్‌తో ఇతర ప్రపంచ దేశాలకు ఉన్న ఆర్థిక లావాదేవీలను పరిగణనలోకి తీసుకుంటే ఆంక్షలు, మిలిటరీ ఖర్చు వంటి వాటి పర్యవసానాలను పక్కన పెడితే తైవాన్ సరఫరా చేసే చిప్స్‌పై ఆధారపడిన ప్రపంచంలోని కంపెనీలకు లక్షల కోట్ల డాలర్ల మేర ఆర్థిక నష్టం జరుగుతుందని ఒక సంస్థ అంచనా.

అమెరికా దుష్ట పథకం అమలు జరిగి తైవాన్ దిగ్బంధానికి గురైతే ..2021లో ప్రపంచ దేశాలతో అది జరిపిన 922 బిలియన్ డాలర్ల విలువగల ఎగుమతి-దిగుమతి లావాదేవీలు నిలిచిపోతాయి. వీటిలో 565 బి.డాలర్ల ఎగుమతులకు కచ్చితంగా ముప్పు వస్తుందని అంచనా. ప్రపంచంలో ఆధునిక చిప్స్‌లో 92శాతం తైవాన్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. ఆటోమోటిక్ మైక్రో కంట్రోలర్స్ 35 శాతం, స్మార్ట్ ఫోన్ చిప్ సెట్స్ 70శాతం అక్కడి నుంచే జరుగుతోంది. ఇవి నిలిచిపోతే వాటి మీద ఆధారపడిన కంపెనీలకు ఏటా 1.6లక్షల కోట్ల డాలర్లమేర రాబడి నష్టం జరుగుతుంది. ఇది తక్షణం జరిగే నష్టమైతే సరఫరాలను పూర్తి స్థాయికి తీసుకు వచ్చేందుకు ఎన్ని సంవత్సరాలు పట్టేది, పెట్టుబడులు ఎంత అవసరమనేది అంచనా వేయటం కష్టం.

ఒక వేళ చైనా గనుక బలవంతంగా స్వాధీనం చేసుకుంటే తైవాన్‌లోని చిప్స్, ఇతర ఆధునిక పరిశ్రమలను ధ్వంసం చేయాలని అమెరికన్లు పిలుపునిచ్చారు. 2021 నవంబరులో అమెరికా ఆర్మీ వార్ కాలేజీ ప్రెస్ ప్రచురించిన ఒక పత్రంలో...ఒక వేళ చైనా విలీనానికి పూనుకుంటే తైవాన్ సెమికండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ(టిఎస్ఎంసి)లను ధ్వంసం చేయాలని సిఫార్సు చేశారు. తైవాన్‌తో నిమిత్తం లేకుండా అమెరికాలోనే చిప్స్ తయారీకి 280 బి.డాలర్లమేర కంపెనీలకు సబ్సిడీ ఇవ్వాలని ఆగస్టులో ఏకంగా ఒక చట్టాన్నే చేశారు. హెచ్చరికలను ఖాతరు చేయకుండా అమెరికా కాంగ్రెస్ స్పీకర్ నాన్సీ పెలోసి తైవాన్ పర్యటనకు వచ్చి రెచ్చగొట్టిన తరువాత ప్రతిగా సెమికండక్టర్ల తయారీకి అవసరమైన ఇసుక ఎగుమతులను తైవాన్‌కు చైనా నిలిపివేసింది. అమెరికన్లు నిజంగా తైవాన్ పరిశ్రమల ధ్వంసానికి పాల్పడితే సంవత్సరాల పాటు వాటిని పూడ్చుకోవటం సాధ్యం కాదు.

ప్రపంచ ఫ్యాక్టరీగా ఎగుమతులతో పాటు, 140 కోట్ల జనాభాతో అతి పెద్ద దిగుమతుల మార్కెట్‌గా కూడా చైనా ఉంది. ఎగుమతీదిగుమతి లావాదేవీలకు గాను బాంకులు ఏటా 6.5 నుంచి ఎనిమిది లక్షల కోట్ల డాలర్ల మేర రుణాలు ఇస్తున్నాయి. చైనాతో ఇతర దేశాలు వివాదానికి దిగితే ఈ లావాదేవీలు చాలా భాగం నిలిచిపోతాయి. ప్రస్తుతం తైవాన్నుంచి చిప్స్ దిగుమతులు చేసుకుంటుంటే, చైనా నుంచి అనేక దేశాలు ఆటోమొబైల్ విడిభాగాలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్నాయి. కరోనా తరుణంలో అక్కడి నుంచి సరఫరాలు నిలిచిపోవటంతో అనేక ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. చైనాతో వాణిజ్యం కొనసాగిస్తున్న అమెరికా ఇటీవల దాని తీవ్రతను పెంచింది. తనకు అవసరమైన వస్తువులను చైనా నుంచి దిగుమతులను కొనసాగిస్తూనే చైనాకు అవసరమైన సాంకేతిక బదిలీల మీద ఆంక్షలను విధిస్తోంది.దాన్ని అధిగమించేందుకు చైనా పూనుకుంది. ఎగుమతులకు అవకాశాలు తగ్గితే ఆ మేరకు దేశీయంగా మార్కెట్‌ను వృద్ధి చేసేందుకు పూనుకుంది.దీని అర్థం తెల్లవారేసరికి విదేశీ పెట్టుబడులు, కంపెనీలు చైనా నుంచి వెళ్లిపోతాయని లేదా ఎగుమతులు నిలిచిపోతాయని కాదు. ఈ రోజు చైనా ఉన్న స్థితిలో ఏ దేశమూ దాని దిగుమతులను నిలిపివేసే స్థితిలో లేదు. అంతగా ప్రపంచం దాని మీద ఆధారపడింది. దానిలో భాగంగానే మన దేశం కూడా. కొందరు కోరుతున్నట్లు చైనా దిగుమతులను నిలిపేసేందుకు నరేంద్రమోడీ సర్కార్ పూనుకోలేదు. కారణం వాటి మీద ఆధారపడిన మన అనేక పరిశ్రమలు దెబ్బతింటాయి.మన దిగుమతులు మన అవసరాల కోసం తప్ప చైనాకు తోడ్పడేందుకు కాదు. నిజానికి చైనా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులు ఇతర దేశాల్లో దొరకనివి కాదు. చైనాతో పోలిస్తే అమెరికా, ఐరోపా దేశాల నుంచి చేసుకొనే దిగుమతి ఖర్చును మన కంపెనీలు భరించలేవు. అందుకే వాటి వత్తిడి మేరకు మోడీ సర్కార్ అనుమతించకతప్పటం లేదు.

జనవాక్యం

కొలీజియం వ్యవస్థలో మార్పు రావాలి

కేంద్ర న్యాయశాఖామంత్రి తరచుగా న్యాయస్థానాన్ని తప్పుపడుతున్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు 'లక్షలాది ముఖ్యమైన కేసులు పెండింగ్ ఉన్నప్పటికీ న్యాయవ్యవస్థ సెలవులు బాగా తీసుకోవడం మానలేదు. చిన్న చిన్న కేసులు, బెయిల్‌పై నిర్ణయాలు, ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై తన సమయం వెచ్చిస్తుంది' అన్నట్లు మాట్లాడారు. న్యాయవ్యవస్థ సెలవుల సంగతి పక్కన పెడితే ఆయన మాట్లాడిన మిగతా విషయాలు అభ్యంతరకరం. పౌరుల హక్కుల్ని పరిరక్షించడం. క్రింది కోర్టుల తీర్పుపై అప్పీల్ చేసుకునే వెసులుబాటు, తద్వారా పొరపాటున కూడా న్యాయానికి దారులు మూసుకుపోలేదన్న భరోసా కల్పించడం ప్రజాస్వామ్య విధానంలో ప్రజలకు అందుబాటులో ఉన్న గొప్ప విషయం అది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి ఉటంకించిన ఒక ఉదాహరణ ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది.ఉత్తరప్రదేశ్ హైకోర్టు ఒక వ్యక్తికి ఒక చిల్లర దొంగతనానికి (తొమ్మిది కేసులు) సంబంధించి రెండేళ్ల జైలు శిక్షలు తొమ్మిది సార్లు విధించి అన్నీ ఒకదాని తర్వాత ఒకటి అమలు జరిపేలా అంటే 18 ఏళ్ళ జైలులో ఉండేలా తీర్పునిచ్చింది.అంటే ఒక చిల్లర దొంగతనానికి అన్నేళ్లు జైలులో శిక్ష అనుభవించాల్సి రావడం అన్యాయమే కదా. ఆ కేసులో సుప్రీం కోర్టు జైలు శిక్షని రెండేళ్లకు పరిమితం చేసి ఆ వ్యక్తికి న్యాయం చేసింది. కొలీజియం వ్యవస్థలో లోపాల్ని సవరించేలా కేంద్రం,న్యాయవ్యవస్థ పనిచేయాలి.

- డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ, పార్వతీపురం. 94408 36931.

సామాన్యులను దోచుకోవడంతోనే ద్రవ్యోల్బణం

- రాష్ట్రాల హక్కులు కాలరాస్తున్నారు
- ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు చేయటం లేదు
- రాజ్యసభలో సిపిఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సామాన్యులను దోచుకోవడంతోనే ద్రవ్యోల్బణం పెరుగుతోందని సిపిఎం రాజ్యసభ ఎంపి జాన్ బ్రిట్టాస్ అన్నారు. ద్రవ్య వినిమయ బిల్లుపై మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్చలో జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో వాస్తవంగా ఏం జరుగుతుందో దేశ ప్రజలు తెలుసుకుంటున్నారని అన్నారు. నోట్ల రద్దు వల్ల దేశంలో కోట్లాది మంది ప్రజల జీవితాలు నాశనమయ్యాయని అన్నారు. నగదు చెలామణి తగ్గి, డిజిటల్ లావాదేవీలు పెరుగుతాయని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ నగదు చెలామణి పెరిగిందని తెలిపారు. దేశంలో పరిశోధాత్మక జర్నలిజమనేదే లేదని, కేవలం మంత్రుల ఇంటర్వ్యూలు మాత్రమే పరిశోధనాత్మక జర్నలిజంగా మారాయని అన్నారు. ప్రభుత్వం విధానాలను ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వాన్ని విమర్శించేందుకు సాహసించటం లేదని పేర్కొన్నారు. రాజ్యసభ ఛైర్మన్ చిన్న విమర్శ చేసినా కూడా మీడియా రిపోర్టు చేయదని అన్నారు. దేశంలో దిగుమతులు పెరుగుతుంటే, దేశ ఆర్థిక వ్యవస్థ ఎలా బలోపేతం అవుతుందని ప్రశ్నించారు. రుణాలు మాఫీ చేసి ధనవంతులకు ఉచితాలు, సౌకర్యాలు కల్పిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు ఇబ్బందులు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉందని దుయ్యబట్టారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం సెస్, సర్ చార్జ్‌ల పేరుతో రూ.7.06 లక్షల కోట్లు వసూలు చేసిందని, గతంలో కేవలం రూ.49 వేల కోట్లు మాత్రమే వసూలు చేసిందని అన్నారు. 1,500 శాతం పెరిగిందని, కానీ రాష్ట్రాలకు ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు చేయటం లేదని విమర్శించారు. సామాన్యులను దోచుకోవడమే ద్రవ్యోల్బణానికి కారణమని అన్నారు. దేశంలో క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని, దేశాభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించాలని సూచించారు.

భారత నౌకాదళానికి స్కార్పియన్ జలాంతర్గామి అప్పగింత

న్యూఢిల్లీ : స్కార్పియన్ తరగతికి చెందిన ఐదవ జలాంతర్గామి వాగిర్‌ను మంగళవారం ముంబయిలోని మజగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ (ఎండిఎల్), భారత నౌకాదళానికి అప్పగించింది. వచ్చే నెలలో వాగిర్ తన సేవలను ప్రారంభిస్తుందని నౌకాదళ అధికారులు తెలిపారు. గత జలాంతర్గామిలతో పోలిస్తే వాగిర్ అతి తక్కువ సమయంలో అన్ని ప్రధాన పరీక్షలను పూర్తి చేసుకోవడం గర్వించదగిన విషయమని నౌకాదళం ఒక ప్రకటనలో తెలిపింది. 2020 నవంబరు 12న వాగిర్ జల ప్రవేశం కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి 1నుండి సముద్ర జలాల్లో పరీక్షలు ప్రారంభించారు. డిసెంబరు నెలతో అన్ని ప్రధాన పరీక్షలను పూర్తి చేసుకుంది. కేవలం 24 నెలల వ్యవధిలోనే నౌకాదళానికి మూడు జలాంతర్గాములను అప్పగించడం గుర్తించదగిన విజయమని నావికాదళం ఒక ప్రకటనలో పేర్కొంది. 2021 మార్చిలో ఐఎన్ఎస్ కరంజ్, 2021 నవంబర్‌లో ఐఎన్ఎస్ వేలా నౌకాదళంలో చేరాయి.

పిరమిల్ కేపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance

(గతంలో డిహెచ్ఎఫ్ఎల్)
సిఐఎన్: L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమితి భవనం, అగస్త్య కార్పొరేట్ పార్క, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070 టి+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం 4 రూల్ స్వాధీనతా నోటీసు (స్థిరాస్థి కొరకు)

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్ఎఫ్ ఎల్) యొక్క ఆధీకృత అధికారి దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని 60 రోజులలోగా చెల్లించవలెనని రుణగ్రహీత(లు)/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైంది. రుణగ్రహీత తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, సదరు రూల్స్‌లోని 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఆధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరచుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రక్షించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది. ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానికాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు (డిహెచ్ఎఫ్ఎల్) యొక్క తనఖాకు లోబడి ఉంటాయని తెలపడమైనది

క్ర. సం	రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	తనఖాలో వున్న స్థిరాస్థి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ, బకాయి మొత్తము	స్వాధీనతా తేదీ
1	**APP ID & LOAN CODE:-01199617&00000678** శాఖ పేరు- గుంటూరు నాగేశ్వరరావు తిరుమలశెట్టి, డో.నం.7-34, పన్ను నం.1130, డో.నం.1025/ఎ1, జండా చెట్టు వద్ద, కొల్లూరు వద్ద-తెనాలి రోడ్డు కొల్లూరు గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522324 నాగేశ్వరరావు తిరుమలశెట్టి, క్వార్టర్ నం.సి-97, టి ఎస్ ఎస్ పి పోలీస్ క్యాంప్, 8వ బెటాలియన్ కొండాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి తెలంగాణ-500084 నాగేశ్వరరావు తిరుమలశెట్టి, డి సాయ్, 8వ బెట్టాలియన్ హైదరాబాద్, రంగారెడ్డి తెలంగాణ-500084 లక్ష్మి శిరీషా తిరుమలశెట్టి, 16-14-37, బ్రంహంగిరి గుడి వీధి పాత గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001.	డో.నం.7-34, పన్ను నం.1130, డో.నం.1025/ఎ1, జండా చెట్టు వద్ద, కొల్లూరు వద్ద-తెనాలి రోడ్డు కొల్లూరు గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522324	24-May-2021 For Rs. 1286902/-	16-Dec-2022
2	**APP ID & LOAN CODE:- 00951748&00002028** శాఖ పేరు: హైదరాబాద్ సేల్స్ వర్టికల్ వెంకట శ్రీనివాసరావు ముప్పాల, హౌ.నం.4-60, పోలేరమ్మ గుడి వీధి, బుడంపాడు గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017 వెంకట శ్రీనివాసరావు ముప్పాల, ఫ్లాట్ నం.203, ఎస్ వి హెచ్ పి ఆర్ ఎమ్ ఎస్ అపార్ట్‌మెంట్స్, లేక్ వ్యూ కాలని, ప్రగతి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ 500072. వెంకట శ్రీనివాసరావు ముప్పాల, ఫ్రాన్చీస్ ఆఫ్ సి డి ఈక్విసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం.302, వెంకటేశ్వర ప్లాజా కూకట్‌పల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500072 మంగపతి రావు ముప్పాల, హౌ.నం.4-60, బుడంపాడు, పోలేరమ్మ గుడి వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017	హౌ.నం.4-60, పోలేరమ్మ గుడి వీధి, బుడంపాడు గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017	18-Jan-2022 For Rs. 1363381/-	16-Dec-2022

ప్రదేశం : హైదరాబాద్
తేది: 20.12.2022

అధీకృత అధికారి,
పిరమిల్ కేపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)

ఏపిలో నాలుగేళ్లలో 4,340 అత్యాచార కేసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేళ్లలో మహిళలపై 4,340 అత్యాచారాలు జరిగాయని కేంద్ర హోం సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2018తో పోల్చితే 2021 నాటికి అత్యాచారాలు 22 శాతం, మహిళలపై దాడులు 15 శాతం, ఆత్మగౌరవానికి భంగం కలిగించిన కేసులు 31 శాతం పెరిగాయని తెలిపారు. 2018 నుంచి 2021 మధ్య మహిళలపై 4,340 అత్యాచారాలు, 8,406 ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఉదంతాలు, 18,883 సాధారణ దాడులు జరిగాయని తెలిపారు. తెలంగాణలో మహిళలపై 2,193 అత్యాచారాల ఘటనలు చోటు చేసుకున్నాయని, మహిళలపై దాడులకు సంబంధించి 18,029 కేసులు, 2,913 ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఉదంతాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నాలుగేళ్లలో మహిళలపై అత్యాచారాలకు సంబంధించి 1,25,111 ఘటనలు చోటు చేసుకున్నాయని, మహిళలపై దాడులకు సంబంధించి 3,51,948 కేసులు నమోదయ్యాయని, 28,782 ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఉదంతాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఏపిలో మహిళలు, బాలికలపై నాలుగేళ్లలో 12 యాసిడ్ దాడులు జరిగాయని, 51 గ్యాంగ్ రేపులు జరిగాయని, 1,335 మంది మహిళలు హత్యకు గురయ్యారని చెప్పారు. తెలంగాణలో 14 యాసిడ్ దాడులు, 63 గ్యాంగ్ రేపులు జరిగాయని, 1,021 మంది మహిళలు హత్యకు గురయ్యారని తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మహిళలు, బాలికలపై నాలుగేళ్లలో 488 యాసిడ్ దాడులు, 7,921 గ్యాంగ్ రేపులు, 33,620 మంది మహిళలు హత్యకు గురయ్యారని తెలిపారు.

మూడేళ్లలో తొమ్మిదిళ్లే పూర్తి

గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిదిళ్లే పూర్తయ్యాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2019-20 నుంచి 2021-22 వరకు మూడేళ్లలో పిఎంఎవై-జి కింద 1,19,690 ఇళ్లు మంజూరయ్యాయని, తొమ్మిదిళ్లే పూర్తయ్యాయని తెలిపారు. తెలంగాణ, పుదుచ్చేరిల్లో ఈ పథకం అమలు కావటం లేదని అన్నారు.

గత నాలుగేళ్లలో ఏపి రోజువారీ కూలీలు 9,192 మంది ఆత్మహత్య

ఏపిలో గత నాలుగేళ్లలో 9,192 మంది రోజువారీ కూలీలు ఆత్మహత్యకు పాల్పడ్డారని కేంద్ర హోం సహాయ మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. తెలంగాణలో 13,817 మంది రోజువారీ కూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1,42,360 రోజువారీ కూలీలు ఆత్మహత్య చేసుకున్నారు.

నాలుగేళ్లలో ఏపిలో దళితులపై 7,871 దాడులు

గత నాలుగేళ్లలో ఏపిలో దళితులపై 7,871 దాడులు జరిగినట్లు కేంద్ర హోం సహాయ మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. తెలంగాణలో నాలుగేళ్లలో 6,928 దళితులపై దాడులు జరిగాయని తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులపై 1,89,569 దాడులు జరిగాయని అన్నారు.

ఏపిలో ఏడాదిలో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు 22,42,769 తగ్గుదల

ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదిలో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు 22,42,769 తగ్గారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

నరసరావుపేటలో గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రం పెట్టాలనే అభ్యర్థన అందలేదు

నరసరావుపేటలో గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రం, మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలనే అభ్యర్థన తమకు అందలేదని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవర్ తెలిపారు. వైసిపి ఎంపి పరిమల్ నత్వానీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రగిరిలో మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ ఒకటి స్థాపించబడిందని తెలిపారు.

ఆరేళ్లలో రూ.11.17 లక్షల కోట్లు మాఫీ

- కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరద్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గత ఆరేళ్లలో బ్యాంకులు రూ. 11.17 లక్షల కోట్ల మొండి బకాయిలను మాఫీ చేశాయని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరద్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. "ఆర్‌బిఐ డేటా ప్రకారం ప్రభుత్వ రంగ బ్యాంకులు (పిఎస్‌బిలు), షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు (ఎస్‌సిబిలు) గత ఆరేళ్లలో వరుసగా రూ.8,16,421 కోట్లు, రూ.11,17,883 కోట్ల మొత్తాన్ని రద్దు చేశాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులకు కోటి రూపాయల కంటే ఎక్కువ డిఫాల్ట్ చేసిన రైట్-ఆఫ్‌లు / డిఫాల్టర్ల పేర్లతో సహా జాబితాకు సంబంధించి, రైట్ ఆఫ్ లోన్ ఖాతాలపై రుణగ్రహీతల సమాచారం దాని ద్వారా నిర్వహించబడదని ఆర్‌బిఐ తెలియజేసింది" అని అన్నారు.

టాప్ 10 కంపెనీలకు మొత్తం రూ.5,32,430 కోట్ల రుణం

దేశంలో ప్రభుత్వరంగ బ్యాంకులు టాప్ 10 కంపెనీలకు రూ.5,32,430 కోట్ల రుణం ఇచ్చాయని కేంద్ర మంత్రి భగవత్ కరద్ తెలిపారు. 2022 మార్చి 31 వరకు దేశంలోని టాప్ 10 కంపెనీలకు రూ.61,874 కోట్ల రుణాలు మాఫీ చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల్లో 4.29 లక్షల మంది శాశ్వత ఉద్యోగులు తగ్గుదల

దేశంలోని ప్రభుత్వరంగ సంస్థల్లో 4.29 లక్షల మంది శాశ్వత ఉద్యోగులు తగ్గారని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరద్ తెలిపారు. మరోవైపు కాంట్రాక్ట్ ఉద్యోగులు పెరిగారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సిపిఎస్ఈ)ల్లో 2014 మార్చి 31 నాటికి 13.51 లక్షల మంది శాశ్వత ఉద్యోగులు ఉంటే, 2022 మార్చి 31 నాటికి 9.22 లక్షల మంది ఉద్యోగులకు తగ్గారు. ఎనిమిదేళ్లలో 4.29 లక్షల మంది ఉద్యోగులు తగ్గారు. 2014 మార్చి 31 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల్లో 3.08 లక్షల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉంటే, 2022 మార్చి 31 నాటికి 4.99 లక్షలకు పెరిగారు. అంటే 1.91 లక్షల కాంట్రాక్ట్ ఉద్యోగులు పెరిగారు. 4.29 లక్షల శాశ్వత ఉద్యోగాలు తగ్గి, 1.91 లక్షల కాంట్రాక్ట్ ఉద్యోగాలు పెరిగాయి.

రాష్ట్రాలకు రూ.17,176 కోట్ల జిఎస్‌టి పరిహారం పెండింగ్

రాష్ట్రాలకు ఇవ్వాల్సిన జిఎస్‌టి పరిహారం ఈ ఏడాది జూన్ నాటికి రూ.17,176.4257 పెండింగ్‌లో ఉందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.689.2055 కోట్లు, తెలంగాణకు రూ.547.9005 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు.

ఉపాధి హామీ నిధులు రూ.10,162 కోట్లు పెండింగ్

ఉపాధి హామీ పథకం కింద 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రూ.10,162 కోట్లు నిధులు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. డిసెంబర్ 12 వరకు దేశంలోని 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.5,450 కోట్లు, వేతనాలకు సంబంధించి రూ.4,712 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఏపికి మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.697 కోట్లు, వేతనాలకు సంబంధించి నిధులు రూ.31 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తెలంగాణకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.182 కోట్లు, వేతనాలకు సంబంధించి నిధులు రూ.50 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	మల్లికార్జున నాయక్ ఆర్/ రాధిక రమావత్/ LBHYD00004412898	ఆస్తి షెడ్యూల్: గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పట్టాభిపురం, 1వ లైన్, నల్లపాడు గ్రామం డో.నం.56 కార్యనిర్వాహకులకు వర్తించిన హక్కుల పరిధిలో 499.5 చ.గజాలు. సైట్ మరియు కొలతల ప్రకారం విస్తీర్ణం 495 చ.గజాలు. సైట్ (ఎల్.పి.నం.154/52) దీని హద్దులు: తూర్పు: ప్లాట్ నం.బి1-19 సైట్-90 అడుగులు., దక్షిణం: మున్సిపల్ రోడ్డు-49'-6", పడమర: ప్లాట్ నం.బి1-17 సైట్ 90 అడుగులు., ఉత్తరం: ప్లాట్ నం.బి1-14 మరియు బి1-15 సైట్-49'-6". ఈ సరిహద్దుల పరిధిలో 495 చ.గజాలు. లేదా 413.83 చ.మీటర్లు. కార్యనిర్వాహకుల వర్తించిన హక్కులు అందులో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా యొక్క 247.5 చ.మీటర్ల సైట్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా యొక్క 61.875 చ.గజాలు. శ్రీ లక్ష్మి నలై యొక్క 2వ అంతస్తులో ట్రిపుల్ బెడ్‌రూం ఫ్లాట్ నం.202 కోసం 1506 చ.అడుగులు. ప్లింత్ ఏరియా దీని హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: కామన్ కారిడార్, మెట్లకేస్, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నం.201, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దులు 2వ అంతస్తులో ఫ్లాట్ నం.202 తో అన్నీ ఇతర సౌలభ్య హక్కులు మరియు కార్ పార్కింగ్ సౌకర్యంతో 80 చ.అడుగులు. స్టిల్ట్ ఫ్లోర్ మరియు ఇతర ఉపకరణములతో సహా. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 15.12.2022	24.08.2021/ Rs. 32,06,322.00/-	హైదరాబాద్.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 21 డిసెంబర్, 2022,
ప్రదేశం : గుంటూరు.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఏపిలోని స్థానిక సంస్థలకు రావల్సిన రూ.1,005 కోట్లు విడుదల చేయండి

- కేంద్ర మంత్రికి జాస్తి వీరాంజనేయులు వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక సంస్థలకు రావాల్సిన రూ.1,005 కోట్లు విడుదల చేయాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు మంగళవారం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు వినతి అందజేశారు. ప్రధానమంత్రి కార్యాలయంలో కూడా లేఖ అందజేశారు. 2022-2023లో 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని, తొలి విడత కేంద్రం నుంచి రావలసిన రూ. 1,005 విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 13,344 గ్రామ పంచాయతీలకు, ఇతర స్థానిక సంస్థలకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రెగ్యులర్‌గా గ్రామ పంచాయతీలకు జమ చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న రాష్ట్రంలోని స్థానిక సంస్థ నిధులను విడుదల చేయాలని కోరారు.

ఏపిలో అప్పులు పెరిగాయి : కనకమేడల

ఆంధ్రప్రదేశ్‌లో అప్పులు పెరిగాయని టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ తెలిపారు. ఈ మేరకు రాజ్యసభలో మంగళవారం ద్రవ్య వినిమయ బిల్లుపై ఆయన మాట్లాడారు. అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రమే ఆదుకోవాలని అన్నారు. తాహతుకు మించి ఏపి ప్రభుత్వం అప్పులు చేస్తోందని విమర్శించారు. రాజధానికి భూములు ఇచ్చిన అమరావతి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు పనులపై సవరించిన అంచనాలను ఆమోదించాలని కోరారు. ఏపిలో శాంతిభద్రతలు క్షీణించాయని, మాచర్ల ఘటనను సభ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో సరైన సమయానికి వేతనాలు, పెన్షన్లు ఇచ్చే పరిస్థితి పోయిందని, పనిచేసిన వారికి కూడా బిల్లులు చెల్లించే అవకాశాలు లేవని తెలిపారు.

విచారణకు రండి

- శ్రీశైలం ఇఒకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

శ్రీశైలంలోని వ్యాపారులకు షాపుల కేటాయింపులపై వివరణ ఇచ్చేందుకు ఈ నెల 27న విచారణకు స్వయంగా హాజరుకావాలని శ్రీశైలం ఆలయ ఇఒను హైకోర్టు ఆదేశించింది. లలితాంబిక వ్యాపార సముదాయంలో షాపుల కేటాయింపుపై ఇఒ లవన్న వివరణ ఇవ్వాలని జస్టిస్ బి.కృష్ణమోహన్ మంగళవారం ఆదేశించారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ తమను షాపుల నుంచి ఖాళీ చేయించారంటూ ఎమ్‌డి రఫీ సహా 25 మంది దాఖలు చేసిన కేసులో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

భవనంపై నుంచి టీచర్ తోసివేయడంతో 4వ తరగతి విద్యార్థి మృతి

బెంగళూరు : ఇనుప రాడ్‌తో కొట్టడంతో పాటు, మొదటి అంతస్తు నుంచి టీచర్ తోసివేయడంతో నాల్గవ తరగతి విద్యార్థి భరత్ మృతి చెందిన దారుణం కర్ణాటకలోని గడాగ్ జిల్లాలో సోమవారం జరిగింది. హద్లి గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు ముతప్ప యెల్లప్ప హదగాళి ఈ దారుణానికి పాల్పడ్డాడు. విద్యార్థిని రక్షించే క్రమంలో అతని తల్లి, మరొక ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరూ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ముతప్ప అక్కడ నుంచి పరారయ్యాడు. ముతప్పపై కేసు నమోదు చేశామని, త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు చెప్పారు. ఈ ఘటనకు గల కారణమేంటో ఇంకా వెల్లడి కాలేదని పోలీసులు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation

బెంజ్‌సర్కిల్ శాఖ,
విజయవాడ-520010. ఫోన్: 0866-2496647.

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1	ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) **శ్రీ ఆలమూరి షణ్ముఖ సంతోష్ శ్రీ రామ్ కుమార్,** తండ్రి: ఆలమూరి సాంబశివ రావు, 2) **శ్రీ ఆలమూరి సాంబశివ రావు,** తండ్రి: సీతా రామయ్య. 3) **శ్రీమతి ఆలమూరి సుందరి పద్మ,** భర్త: ఆలమూరి సాంబశివ రావు, డి.నెం. 49-3-65, గాంధీ కాలనీ, గుణదల వంతెన, విజయవాడ-520004. 4) **శ్రీమతి దొడ్డ స్వరాజ్య లక్ష్మి,** భర్త: కృష్ణమూర్తి, 5) **శ్రీమతి పేరూరి అంజనా దేవి,** భర్త: రామారావు, 6) **శ్రీమతి సూరేపల్లి ప్రమీలా కుమారి,** భర్త: చంద్రశేఖర్ (లేట్), డి.నెం.24-23-19, డి.నెం. 24-20-3, దుర్గాపురం, విజయవాడ-520003. **ఋణ స్వభావం - హౌసింగ్ లోన్ - 160930100000317, ఋణ పరిధి - 5 లక్షలు, తేదీ. 29-09-2022 నాటికి బకాయి మొత్తము రూ. 4,34,013/- డిమాండ్ నోటిసు తేదీ. 08-12-2022.** స్థిరాస్తి వివరములు: విజయవాడ, దుర్గాపురం, ఆదిరాజు వీధి, డి.నెం.24-20-3 & 24-23-19, మొత్తం విస్తీర్ణం 360 చ॥గ॥ల స్థలంలో 240 చ॥గ॥లలో అవిభాజ్య & అనిశ్చితపు 4/6వ వాటా, విజయవాడలోని సబార్డినేట్ జడ్జి వద్ద ఆమోదించబడిన కాంప్రమైజ్డ్ డిక్రి పాస్డ్ ఒ.యస్.నెం.509/1990, తేదీ.31-12-1990లో సరిహద్దులు. **తూర్పు:** సుబ్రమణ్యం గారి అస్తి, **దక్షిణం:** వడ్లపూడి నిర్మలాదేవి గారి అస్తి, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు.
2	ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) **శ్రీ చాట్ల లూథర్ ప్రశాంత్ కుమార్ (ఋణగ్రహీత),** తండ్రి: చాట్ల దేవసహాయం, డి.నెం.40-3-18, 1వ అంతస్తు, రాజేశ్వరి నిలయం, మాన్య షోరూమ్ వెనుక, బందర్ రోడ్, విజయవాడ-10. 2) **శ్రీ చాట్ల లూథర్ ప్రశాంత్ కుమార్ (ఋణగ్రహీత),** తండ్రి: చాట్ల దేవసహాయం, హై స్కూల్ రోడ్, నిడుమోలు, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా-521135. 3) **మెస్సర్స్ సువార్త ఎంటర్‌ప్రైజెస్,** ప్రొ: చాట్ల లూథర్ ప్రశాంత్ కుమార్, డి.నెం.40-6-9, రెవెన్యూ కాలని, మొగల్రాజపురం, విజయవాడ-10. **ఋణ స్వభావం - హౌసింగ్ లోన్ - 160930100012242, ఋణ పరిధి - 27 లక్షలు, తేదీ. 06-12-2022 నాటికి బకాయి మొత్తము రూ. 29,81,779.43 పై. డిమాండ్ నోటిసు తేదీ. 08-12-2022.** స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు, గుణదల సబ్-రిజిస్ట్రీ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఆర్.వార్డ్ నెం.9, బ్లాక్ నెం.10, యన్.టి.యస్ నెం.438, పాత అసెస్‌మెంట్ నెం. 20176 & 20177, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.180816, పాత డి.నెం. 27-17-74, ప్రస్తుత డి.నెం.27-17-74/7 గవర్నర్‌పేట్, బీసెంట్ రోడ్, పెద్దిభొట్ల వారి వీధి, విజయవాడ-2 కు హద్దులు: **తూర్పు:** పెద్దిభొట్ల వారి వీధి, **దక్షిణం:** ముద్ద నారాయణ శర్మ భవనం, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** తుమ్మలపాటి అన్నపూర్ణమ్మ హాస్టల్ భవనం. పై సరిహద్దుల లోపల 33 చ॥గ॥లలో ఉమ్మడి అవిభాజ్య వాటా. లేదా 27.60 చ॥మీ॥ల మొత్తం 1175.32 చ॥గ॥లు లేదా 981.748 చ॥మీ॥ల స్థలం. షెడ్యూల్-బి: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2173/2013, తేది: 28-03-2013, యస్.ఆర్.ఓ విజయవాడ తూర్పు, రామచంద్ర అపార్ట్‌మెంట్స్ పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.6 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.5. పై సరిహద్దుల మధ్య మొత్తం 1500 చదరపు అడుగుల విస్తీర్ణం (ప్లింత్, కామన్ & పార్కింగ్), అన్ని సాధారణ సౌకర్యాలు, ఫర్నిచర్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం.6473310054056 మరియు అన్ని సులభ హక్కులతో.
3	ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) **శ్రీమతి వడ్లపట్ల అమృతవల్లి,** భర్త: జయరామకృష్ణ కౌదరి, 2) **శ్రీ వడ్లపట్ల జయరామకృష్ణ చౌదరి,** తండ్రి: వీర భద్రయ్య, డి.నెం.6-65, వెంకటేశ్వర థియేటర్ పక్కన, ఏపూరు గ్రామం, పెదపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534437. **ఋణ స్వభావం - హౌసింగ్ లోన్ - 160930100001361, ఋణ పరిధి - 13 లక్షలు, తేదీ. 29-09-2022 నాటికి బకాయి మొత్తము రూ. 4,91,064.16 పై. డిమాండ్ నోటిసు తేదీ. 08-12-2022.** స్థిరాస్తి వివరములు: వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3192/1983, తేది: 09-02-1983 ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు రిజిస్ట్రర్ ఆఫీస్ (ప్రస్తుతం వట్లూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి), పెదపాడు మండలం, ఏపూరు గ్రామంలో డి.నెం. 488/2, 488/3 & 448/4లో మొత్తం ఎకరం 0.06 సెంట్ల విస్తీర్ణంలో ఎకరం 0.03 సెంట్లు (0.012 హెక్టార్లు) దక్షిణ భాగంలో స్థలం మరియు టెర్రేస్డ్ తో గల ఇల్లు ఈ దిగువ హద్దులలో **తూర్పు:** విక్రేతదారుని భూమి (గొట్టపు రామలింగేశ్వరరావు & ఇతరులు), దారి, **దక్షిణం:** హనుమాన్ జంక్షన్ నుండి ఏలూరు రోడ్డు. **పడమర:** కామినేని సురేంద్ర బాబు గారి భూమి. **ఉత్తరం:** విక్రేతదారుని భూమి (గొట్టపు రామలింగేశ్వరరావు & ఇతరులు). పంచాయతీ రికార్డుల ప్రకారం వార్డు నెం.13, అసెస్‌మెంట్ నెం.468, డి.నెం.6-65లో గల గ్రౌండ్ ఫ్లోర్ టెర్రేస్డ్ ఇల్లు.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు బెంజ్‌సర్కిల్ శాఖ నుండి పొందిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **బెంజ్‌సర్కిల్ శాఖ** వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఎ (నిరర్థక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌క్షట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేదీ వరకు జేబు ఖర్చులతో సహ ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెబ్ట్స్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరీత్య వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 08-12-2022
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

న్యాయం కావాలి

- పెరూ వీధుల్లో శవపేటికలతో బాధితుల ప్రదర్శన

లిమా : పెరూ ప్రభుత్వ బలగాలు చేపట్టిన అణచివేత చర్యల్లో మరణించిన తమ వారికి న్యాయం జరగాలని కోరుతూ వారి బంధువులు పెరూ నగరమైన ఆయోచు రాజధాని హమాంగలో శవపేటికలతో ప్రదర్శన నిర్వహించారు. అధ్యక్షురాలు దినా బొలుర్టె వెంటనే రాజీనామా చేయాలని, ఈ మరణాలకు కారకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత వారంలో ఈ అయోచు నగరంలోనే తొమ్మిది మంది ఆందోళనకారులు మరణించారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగడంతో వాటిని అదుపు చేసేందుకు ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. ఆ ఆంక్షలను ఉల్లంఘించి నిరసన తెలియజేసిన వారిపై ప్రభుత్వ బలగాలు అణచివేత చర్యలకు దిగాయి. హమాంగ ప్రధాన వీధుల మీదుగా ప్రదర్శన అనంతరం శ్మశాన వాటికకు వెళ్లి పార్థివ దేహాలను సమాధి చేశారు.

పంజాబ్‌లో మద్యం ఫ్యాక్టరీ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు విమర్శిస్తున్నారు. భూగర్భ జలాలు కలుషితం కావడం, పంటలు సరిగ్గా పండకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ నష్టం, వాయు కాలుష్యం బాగా వుందన్నారు. ఈ మద్యం ఫ్యాక్టరీని జులై 24న ప్రారంభించారు. ఈ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా సంజా జిరా మోర్చా బ్యానర్ కింద నిరసనలు జరుగుతుండటంతో 146 రోజుల పాటు ఫ్యాక్టరీని మూసివేశారు. దాంతో ఫ్యాక్టరీ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. యాజమాన్యానికి అనుకూలంగా పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పు ఇచ్చింది. ప్రస్తుత ధర్నా ప్రాంతాన్ని ఫ్యాక్టరీ నుంచి 300 మీటర్ల దూరానికి తరలించాలని, రూ.20 కోట్ల జరిమానా కట్టాలని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు తీర్పు ప్రకారం ఫ్యాక్టరీని తాజాగా మళ్లీ తెరవడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ధర్నాను ముగించాలని వ్యవసాయ మంత్రి కుల్దీప్ సింగ్ ధలివాల్ ఆ ప్రాంతానికి ఆదివారం వచ్చి ఆందోళనకారులను కోరగా, వారు తిరస్కరించారు. సోమవారం నుంచి ఫ్యాక్టరీ ప్రధాన ద్వారం వద్ద స్థానికులు ఆందోళన నిర్వహిస్తున్నారు. మాన్సుర్‌వాల్ గ్రామంతో పాటు సమీప గ్రామాల నుంచి వచ్చిన రైతులు, ప్రజలు మంగళవారం ఆందోళన నిర్వహించారు. పోలీసులు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, బ్యారికేడ్లను నెట్టివేసి ఫ్యాక్టరీ లోపలకు దూసుకెళ్లారు. పోలీసులు లాఠీలతో ఆందోళనకారుల్ని చితకొట్టారు. అనేక మందిని అరెస్టు చేసి అక్కడి నుంచి బస్సుల్లో తరలించారు. ధర్నా ప్రాంతాన్ని బలవంతంగా ఖాళీ చేయించారు. గ్రామానికి వచ్చే మార్గాలన్నింటినీ మూసివేశారు. సంజా జిరా మోర్చా నేతలను అరెస్టు చేయడంతోపాటు, వారి ఇళ్లలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు.

మీకోసం

ముదిరిపోయిన ఆనపకాయ గింజలను బియ్యంతో కలిపి నానబెట్టి, రుబ్బి చేసే దోసెలు చాలా రుచిగా ఉంటాయి.

జీవన సారథం

మనలో ఉన్న అన్ని లోపాల కన్నా వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడమే అతిపెద్ద లోపం.

ఎన్నో పాఠాలు

మా మంచి మామయ్య వచ్చాడు
మామిడి పండ్లు ఎన్నో తెచ్చాడు
మంచితనం నేర్పి వెళ్ళాడు !

ఆహా మా మంచి అత్తమ్మ వచ్చింది
అరటి పండ్లు ఎన్నో తెచ్చింది
ఆటలు ఎన్నెన్నో నేర్పి వెళ్ళింది !

భలే భలే బాబాయ్ వచ్చాడు
బొప్పాయి పండ్లు ఎన్నో తెచ్చాడు
బాధ్యతలు బోధించి వెళ్ళాడు !

ప్రియమైన పిన్ని వచ్చింది
పనస పండ్లు ఎన్నో తెచ్చింది
ప్రేమను పంచి వెళ్ళింది !

అనంత ప్రేమల అమ్మ వచ్చింది
అనాస పండ్లు ఎన్నో తెచ్చింది
ఆయువు పోసి ప్రేమతో పెంచింది !

నన్ను నడిపించే నాన్న వచ్చాడు
నేరేడు పండ్లు ఎన్నో తెచ్చాడు
నాకు అన్నీ ఆయనే అయ్యాడు !

- బోనగిరి పాండు రంగ
తొర్రూరు

తేడాలు గుర్తించండి

పిల్లలూ!
ఈ చిత్రంలో
ఆరు తేడాలు ఉన్నాయి.
అవి ఏంటో
గుర్తించండి.



నేను గీసిన బొమ్మ

- ప్రవీణ్,
6వ తరగతి,
జెడ్పిహెచ్ఎస్ స్కూలు,
హవేలీ,
ఘనాపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆమె పాలిథిన్‌ను బూడిద చేసింది!

'ప్రపంచ వ్యాప్తంగా పాలిథిన్ పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది. వీటివల్ల మానవాళికి ప్రమాదం పొంచి ఉంది' అని రేడియోలో చెప్పిన మాటలు నసీరా అక్తర్‌ను ప్రభావితం చేశాయి. సాంకేతిక విద్య లేకపోయినా, ఆమె శాస్త్రీయ సాధనతో కొత్త ఆవిష్కరణకు పూనుకున్నారు. ఎలాగైనా పాలిథిన్‌ను వాతావరణంలో ఏ ప్రభావం చూపకుండా బూడిద చేయాలని నిర్ణయించుకున్నారు. ఆమె చర్యలు, పరిశోధన చూసి జనం, అధ్యాపకులు హేళన చేశారు. పిచ్చి పట్టిందని నవ్వుకున్నారు. అయినా ఆమె ప్రయోగాలు ఆపలేదు. పట్టుసడలకుండా ఏడేళ్లు చేసిన ప్రయోగాలు చివరకు ఫలితం ఇచ్చాయి. నసీరా అక్తర్ ఆవిష్కరణ చూసి రాష్ట్రపతి అవార్డు అందజేశారు. దీని వెనక ఆమె చేసిన కృషి తన మాటల్లో విందాం.

'మాది దక్షిణ కాశ్మీర్‌లో కుల్గాం జిల్లా. మారుమూల ప్రాంతం కనిపోరా గ్రామం. మాది పేద కుటుంబం. పదో తరగతి పాసైన వెంటనే నాకు పెళ్లి చేశారు. ఇంకా చదువుకోవాలని ఉన్నా- నాన్న మాటకు కట్టుబడి తలవంచా. నా భర్తకు కిరాణా షాపు ఉంది. ఆయన రేడియో వింటూ వ్యాపారం చూసుకుంటారు. ఒక రోజు రేడియోలో పర్యావరణ నిపుణులు పర్యావరణం గురించి సందేశాత్మక విషయాలు చెబుతున్నారు. ' పాలిథిన్ తప్ప భూమిలో ప్రతిదీ నశిస్తుంది. అదే భూమిని కలుషితం చేస్తూ, పర్యావరణానికి హాని చేస్తుంది' అని ఆయన చెప్పారు. ఆ మాటలు నాలో కలవరాన్ని పెంచాయి. చాలా రోజులు మెదడు మీద ప్రభావం చూపాయి. ప్రకృతి నుంచి దొరికే వస్తువులు, పదార్థాలు ప్రకృతికి ఎందుకు హానీ కలిస్తాయి? ఈ పాలిథిన్‌ను పర్యావరణ అనుకూల పద్ధతిలో నాశనం ఎలా చేయాలి?' ... ఇలా ఆలోచనలు సాగాయి.

ఇల్లే ప్రయోగశాల

నాకు ఉన్న పరిజ్ఞానంతో నివాసం ఉంటున్న ఇంట్లో ఒక గదిని లాబొరేటరీగా మార్చాను. నా భర్త కిరాణా షాపుకు వెళ్లినప్పుడు, చుట్టూ జనం చూడకుండా ఆ గదిలోకి వెళ్లి పాలిథిన్ కవరును ఎలా నాశనం చేయాలో పరీక్షలు ప్రారంభించాను. ఎన్నో ప్రయోగాల తర్వాత పాలీథిన్ రేపర్లకు హెర్బల్ ద్రావణాన్ని పూసి, చిన్న పింగాణి పాత్రలో చెత్త వేసి కాల్చాను. అది కాగితంలా వెంటనే తగలబడిపోయింది. దీన్ని అధికారులకు వివరించే ప్రయత్నాలు మొదలు పెట్టాను. ఈ క్రమంలో మా చుట్టూ జనం నన్ను ఎగలాళి చేశారు. నేను చెప్పేది విని, కవర్లు తగలబెట్టడం ఏంటి?... పిచ్చిపట్టిందని నవ్వుకున్నారు. కాలుష్యం కలిగించే ప్లాస్టిక్‌ను పారవేసేందుకు ఒక పరిష్కారాన్ని కనుగొన్నానని నాకు తెలుసు. అందుకే అవేమీ పట్టించుకోకుండా నా ప్రయత్నాలు కొనసాగించా.

శాస్త్రీయంగా పరిశోధన

కానీ నా ఆవిష్కరణపై ప్రపంచానికి నమ్మకం కలిగించాలంటే నా శక్తి చాలదు. కాశ్మీర్ విశ్వవిద్యాలయానికి వెళ్లా. అధ్యాపకులనూ కలిశా. అక్కడా ఎదురుదెబ్బ తగిలింది. ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులకు నా ఆవిష్కరణ చెప్పా. వారంతా నా వేష భాషలు చూసి నవ్వారు. కొందరు నా విద్యార్హతలను ప్రశ్నించారు. మరికొందరు అలాంటి అంశాలపై చర్చించేందుకు రీసెర్చ్ స్కాలర్‌ను తీసుకోవాలని చెప్పారు. దాంతో శాస్త్రీయ పదాలపై, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై అవగాహన లేదని అర్థమైంది. నిరాశ పడకుండా వాటిని నేర్చుకునేందుకు అడుగు ముందుకేశా. పాలిథిన్ కవర్‌పై మేజికల్ హెర్బ్ ఎలా పనిచేస్తుందో వివరించడానికి అధ్యయనం ప్రారంభించా. ఒక పక్క అర్థంకాని విషయాలను అధ్యయనం చేస్తూ, ప్రయోగాలు చేశా. ల్యాబ్‌లో పరిశోధనలు విఫలమవుతున్నా.. మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లా. విసిగిపోకుండా సంవత్సరాలు కష్టపడ్డా. ప్రొఫెసర్ మహ్మద్ యూసఫ్ ప్రోత్సాహంతో ఢిల్లీ యూనివర్సిటీ సైన్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్‌కు వెళ్లా. అక్కడ నిపుణుల బృందం ముందు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చా. నేను కనిపెట్టిన హెర్బ్‌ను నీటిలో కలిపి ప్లాస్టిక్ చెత్తపై స్ప్రే చేశాను. తక్కువ వాసనతో పొగతో ప్లాస్టిక్ బూడిదగా కాలిపోయింది. వారు ఆశ్చర్యపోయారు. అభినందించారు. దాంతో నా ఆవిష్కరణ గురించి ప్రముఖ పుస్తకం 'అన్‌సంగ్ ఇన్నోవేటర్స్ ఆఫ్ కాశ్మీర్'లో స్థానం లభించింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 'పాలిథీన్‌ను బూడిదగా మార్చిన మొదటి భారతీయ మహిళ'గా గుర్తింపు వచ్చింది. నా ఆవిష్కరణ గురించి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, కలాం బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రస్తావించారు. రాష్ట్రపతి చేతుల మీదగా నారీ శక్తి పురస్కారం అందుకున్నా. ప్రపంచంలో పేరు పొందిన ఓ పెద్ద కంపెనీ నాతో ఒప్పందం కుదుర్చుకుంది. కాని వీటన్నిటికన్నా ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ప్లాస్టిక్‌ను నాశనం చేస్తున్నాన్న తృప్తి మరో కొత్త ఆవిష్కరణలకు ప్రేరేపిస్తుంది' అంటారు నసీరా అక్తర్.

8 గంటలు నిద్రపోవాల్సిందే ..!

చాలామంది పని ఒత్తిడి కారణంగా వారంలో ఎక్కువ రోజులు ఐదు గంటలు మాత్రమే నిద్రపోతారు. సెలవు రోజుల్లో మాత్రం ఎనిమిది, పది గంటలు నిద్రపోతారు. ఇది సరైన పద్ధతి కాదని వైద్య అధ్యయనాల్లో తేలింది. ఈ విషయం మీదే యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా స్కూలు ఆఫ్ మెడిసిన్ అధ్యయనం చేసింది. ఈ క్రమంలో ప్రయోగంలో భాగంగా పాల్గొన్న వ్యక్తులను వరుసగా ఐదు రాత్రులు నాలుగు గంటల నిద్రకు పరిమితం చేశారు. ఆ తర్వాత రెండు రోజులూ పది గంటల కన్నా ఎక్కువ నిద్ర పోనిచ్చారు.

సుదీర్ఘమైన నిద్ర తర్వాత వారి ప్రతి చర్యల సమయాలు సక్రమంగా లేక అలసటకు గురికావడాన్ని వైద్యులు గుర్తించారు. నిద్రలేని రోజులోనూ వారి ప్రవర్తనలో బద్ధకం, శక్తి లేకపోవడం, పేలవమైన ఏకాగ్రత, చిరాకు, కోపం, మూడ్ స్వింగ్స్ కనిపించాయి. దీర్ఘకాలిక నిద్రలేకపోవడం వల్ల రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులు కనిపించాయి. వారంలో నిద్ర లోపం వల్ల కలిగే నష్టాన్ని నివారించడానికి- తర్వాతి రోజుల్లో ఎక్కువ గంటల నిద్ర స్పష్టంగా సరిపోదని తేల్చారు. రోజులో పోవాల్సిన నిద్రను పూర్తి చేయడానికి 'క్యాచ్- అప్ స్లీప్' ఆరోగ్యకరమైన మార్గం కాదని అధ్యయనంలో తేలింది. అందుకే ఏ రోజు నిద్ర ఆరోజే ఎనిమిది గంటలు తప్పకుండా నిద్రపోవాలని వైద్యులు చెబుతున్నారు. అప్పుడే బలమైన రోగనిరోధక వ్యవస్థ, సరైన మెదడు పనితీరు, శక్తి సంరక్షణ, పునరుద్ధరణ, మెరుగైన భావోద్వేగ ఆరోగ్యం, బరువు నిర్వహణ ఆరోగ్యంగా ఉంటాయి. లేకుంటే దీర్ఘకాలికంగా మానసిక, శారీరక రోగాలకు దారి తీస్తుంది. శరీరాన్ని, మెదడుకు ఎక్కువ పని చెబుతూ శ్రమించిన వారు తగినంత విశ్రాంతి తీసుకుంటూ, ఎనిమిది గంటలు నిద్రపోవాలని వైద్యనిపుణులు తేల్చారు.

మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక
ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి - 522501,
గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

రంగవల్లి



22 చుక్కలు 6 వరుసలు
6 వచ్చేవరకు
- సుజాత.పి.వి.ఎల్,
సైనిక్ పురి,
సికింద్రాబాద్.

ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రమోషన్లు ఇవ్వరా?

- పవర్ గ్రిడ్ కార్పొరేషన్, పీఎస్‌యూల్లో ఎంపిక చేయటం లేదు..
- కేంద్రం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవటం లేదు : పార్లమెంటరీ కమిటీ

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగ సంస్థల్లో (పీఎస్‌యూ) ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు అవకాశం ఇవ్వట్లేదని పార్లమెంటరీ కమిటీ ఆరోపించింది. ప్రభుత్వ రంగ సంస్థల యూనిట్స్‌లలో సీనియర్, బోర్డ్ స్థాయి ఉద్యోగాలకు ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరైనా, ఈ సామాజిక వర్గాల నుంచి ఎవర్నీ ఎంపికచేయట్లేదని పార్లమెంటరీ కమిటీ తన నివేదికలో పేర్కొంది. బీజేపీ ఎంపీ కిరీటి సోలంకి నేతృత్వంలోని కమిటీ ఈ నివేదికను మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. బోర్డ్, మేనేజ్‌మేంట్ స్థాయి పోస్టుల నియామకాల్లో ఇప్పుడున్న విధానాన్ని సమీక్షించాలని కమిటీ ఎన్నోమార్లు కోరినా కేంద్రం పట్టించుకోవటం లేదని, సీరియస్‌గా తీసుకోవటం లేదని కమిటీ విమర్శించింది. ప్రమోషన్లకు విషయంలో ప్రస్తుత నిబంధనల్లో మార్పుల్ని ప్రతిపాదిస్తూ కేంద్ర మంత్రివర్గానికి సంబంధిత విభాగాలు ప్రతిపాదనలు పంపాలని సూచించింది.

"కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలన్నింటిలోనూ ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థుల నియామకాల వివరాలు సమర్పించాలని సంబంధిత అధికారుల్ని కోరాం. సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం భారత రాజ్యాంగం ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు కల్పించింది. అయితే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పీఎస్‌యూలలోని బోర్డ్, సీనియర్ స్థాయి నియామకాల్లో ఎస్‌సి, ఎస్‌టిల ప్రాతినిధ్యం రిజర్వేషన్ల ప్రకారం లేదు. దీనిని సరిచేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన్నే ఉంది" అని కమిటీ పేర్కొన్నది.

ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు ఎంతమంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు? వీరిని ఎందుకు ఎంపికచేయలేదన్న వివరాల్ని ఇవ్వాలని సంబంధిత ఉన్నతాధికారుల్ని కమిటీ కోరింది. ఒక అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకులో ప్రమోషన్లకు అర్హులైన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులున్నా, వారిని ఎంపికచేయలేదని తెలిపింది. వృత్తిలో వారి గత రికార్డులు బాగున్నా, ప్రమోషన్లు ఎందుకు నిరాకరించారో తెలపాలని ఆదేశించింది. ప్రభుత్వ బ్యాంకుల బోర్డ్ డైరెక్టర్స్‌గా ఎస్సీ, ఎస్టీలను ఎందుకు నియమించటం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అలాగే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలోనూ ఆఫీసర్ స్థాయి పోస్టుల్లో ఎస్‌సి, ఎస్‌టి లెవరూ లేదని, పీఎస్‌యూల్లోనూ ఇదే పరిస్థితి ఉందని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.

థాంక్యూ.. ఛాంపియన్స్...

- అర్జెంటీనాకు ఘన స్వాగతం
- అంబరాన్నంటిన సంబరాలు
- సెలవుదినంగా ప్రకటన

బ్యూనోస్ ఎయిర్(అర్జెంటీనా): ఫిఫా వరల్డ్ కప్ గెలిచిన అర్జెంటీనా జట్టు తొలిసారి బ్యూనోస్ ఎయిర్‌కు తెల్లవారుఝామున 3.00గంటలకు చేరుకుంది. లియోనెల్ మెస్సీ నేతృత్వంలోని జట్టు సభ్యులు ఉదయం విమానాశ్రయానికి చేరుకొనే సమయానికి వేలాదిమంది అభిమానులు అక్కడకు విచ్చేశారు. రాజధానికి వెలుపల ఉన్న ఎజీజాలో విమానం నుంచి ఆటగాళ్లు ఒక్కొక్కరిగా బయటకు రాగా.. వారికి రెడ్ కార్పెట్‌తో ఘన స్వాగతం పలికారు. విమానం నుంచి తొలుత మెస్సీ ప్రపంచకప్‌ను తీసుకొని విచ్చేయగా.. ఆ తర్వాత కోచ్ లియోనెల్ సెలోని వచ్చారు. ఆ తర్వాత ఒక్కో ఆటగాడు బయటకు రాగా.. వారి సంతకాలకోసం అభిమానులు ఎగబడ్డారు. 'థాంక్యూ.. ఛాంపియన్స్' అంటూ అభిమానులు బిగ్గరగా కేకలు వేస్తూ.. తమ అభిమానాన్ని చాటుకున్నారు. పాప్ సింగర్ రాక్ బ్యాండ్ లా మోస్కా 'ముచాచోస్' పాటతో ఆటగాళ్లకు స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆటగాళ్లంతా టాప్ లెస్ బస్‌లో అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు బయల్దేరి వెళ్లారు. వీరంతా విమాశ్రయాన్ని వీడి వెళ్లేంతవరకు అభిమానులు జాతీయ జెండాలను ఊపుతూ హర్షధ్వానాలతో మద్దతు తెలుపుతూనే ఉన్నారు. అలాగే అంబరాన్నంటేలా సంబరాలూ జరుపుకున్నారు. 36 ఏళ్ల తర్వాత తమ జట్టు వరల్డ్ కప్ గెలవడంతో ప్రజలంతా వేడుకల్లో మునిగి తేలారు. బునోస్ ఎయిర్స్‌లో జరిగిన వేడుకల్లో కెప్టెన్ మెస్సీతోపాటు ఆటగాళ్లు సంబరాల్లో పాల్గొన్నారు. దాంతో ప్రభుత్వం మంగళవారం జాతీయ సెలవు దినంగా ప్రకటించింది. 'దేశం ఎంతగా సంతోషిస్తుందో చూసేందుకు నేను అర్జెంటీనాలో ఉండాలి అనుకుంటున్నా' అని ఫైనల్లో విజయం తర్వాత మెస్సీ అన్నట్టు అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ మంగళవారం ఓ ప్రనకటనలో తెలిపింది. అర్జెంటీనా జట్టు చివరగా 1986లో డిగో మారడోనా సారథ్యంలో ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. 2014లోనూ మెస్సీ సారథ్యంలోనే అర్జెంటీనా ఫైనల్‌కు చేరినా.. జర్మనీ చేతిలో ఓడి రన్నరప్‌తోనే సరిపుచ్చుకుంది.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడండి

పార్లమెంటులో లేవనెత్తిన ఎంపి బోస్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ విభజన అంశాల్లో ఒకటైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ(బిఆర్ఎఓయు) ఆస్తులు, అంశాలను త్వరిగతిన పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ రాజ్యసభలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. బిఆర్ఎఓయు ప్రత్యేక అధికారిగా ఉన్న డాక్టర్ వెలగా జోషి ఇచ్చిన నివేదిక ఆధారంగా బోస్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై స్పందించాలని గతంలోనూ ఉపరాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను జోషి కలిశారు. ఈ నేపథ్యంలో మంగళవారం బోసు మరోసారి ప్రస్తావిస్తూ ఇప్పటి వరకూ జరిగిన అంశాలను, చర్చలు, నిర్ణయాలను రాజ్యసభకు సమర్పించారు. యూనివర్శిటీ ప్రధాన కార్యాలయం ప్రస్తుతం హైదరాబాదులో ఉందని, పరిపాలన అంతా అక్కడ నుండే జరుగుతోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు చెల్లిస్తున్న ఫీజులన్నీ తెలంగాణా రాష్ట్రానికి వెళ్లిపోతున్నాయని తెలిపారు. యూనివర్శిటీ పరిధిలోని అధ్యయన కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఎపి ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోందని పేర్కొన్నారు. దీంతోపాటు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కూడా పెన్షన్లు, ఇతర బెనిఫిట్లన్నీ తెలంగాణా నుండి పొందాల్సి వస్తోందని, విభజన చేస్తే ఇక్కడ ప్రత్యేక వసతులు, ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డికి పితృవియోగం

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో:

తండ్రి మృతదేహం వద్ద రోదిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ విప్, తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి చెవిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి (మణిరెడ్డి (76)) సోమవారం అర్ధరాత్రి మరణించారు. గత కొంత కాలంగా ఆయన శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి ఊపిరిపీల్చడంలో ఇబ్బంది కలగడంతో కుటుంబ సభ్యులు స్విమ్స్‌కు తరలించారు. వైద్యం చేస్తుండగా పరిస్థితి విషమించి మణిరెడ్డి మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. రాష్ట్ర పిసిసి కార్యదర్శిగా పనిచేసిన మణిరెడ్డి రాజకీయంగా తనకంటూ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు. ప్రస్తుతం తుమ్మలగుంటలో భార్య, పెద్ద కుమారుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మనవళ్లతో కలిసి ఉంటున్నారు. సుబ్రమణ్యం రెడ్డి మృతితో చెవిరెడ్డికి పితృవియోగం పట్ల పలువురు ప్రముఖులు పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. సంతాపం వ్యక్తం చేశారు.

కేరళలోనే పాస్‌పోర్టుదారులు అధికం

న్యూఢిల్లీ : దేశంలో పాస్‌పోర్టు కలిగిఉన్న వ్యక్తులు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా కేరళ నిలిచింది. ఇటీవల లోక్‌సభలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ విషయం వెల్లడయింది. కేరళలో సుమారు 1.13 కోట్ల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయి. ఆ తరువాత స్థానాల్లో మహారాష్ట్ర, తమిళనాడు ఉన్నాయి. జనాభా నిష్పత్తి ప్రకారం పాస్‌పోర్టుల విషయంలో కేరళ అగ్రస్థానంలో నిలిచింది. కేరళలో 31.6 శాతం మందికి పాస్‌పోర్టులున్నాయి. ఈ విషయంలో పంజాబ్ (25.3 శాతం మందికి), ఢిల్లీ (18.6 శాతం మందికి) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇతర దేశాలకు ప్రయాణించే సౌకర్యాల అంశం జాబితాలో భారత్ 69వ స్థానంలో నిలిచింది. ఇతర దేశాలకు వీసా లేకుండా ప్రయాణించే సౌకర్యం లేదా చేరుకోగానే వీసా లభించే సౌకర్యం ఆధారంగా ఈ జాబితా తయారు చేస్తారు. భారతీయులు వీసా లేకుండా 22 దేశాలకు ప్రయాణం చేయవచ్చు. నేపాల్, భూటాన్, మారిషస్, బార్బడోస్, డొమినికా, గ్రెనడా, జమైకా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, మైక్రోనేషియా, ఫిజి, గాంబియా, సెనెగల్, సెర్బియా వంటి దేశాలకు వీసా లేకుండానే భారతీయులు ప్రయాణం చేయవచ్చు.

పుట్టినరోజు వేడుకలకు రూ.2.5 కోట్లా?

టిడిపి విస్మయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు వేడుకలకు రాష్ట్ర సాంస్కృతిక, క్రీడా శాఖలు రూ.2.50 కోట్లు వెచ్చించడంపై టిడిపి విస్మయం వ్యక్తం చేసింది. ఇది చాలా దారుణమని ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ విమర్శించారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిధులు వెచ్చించడంతోపాటు మంత్రి రోజా నేరుగా కార్యక్రమాల్లో పాల్గొనడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇలా చేయలేదని తెలిపారు.

ఆంధ్ర 277/5

తమిళనాడుతో రంజీట్రోఫీ మ్యాచ్

చెన్నై: తమిళనాడుతో జరుగుతున్న రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 5వికెట్లు నష్టపోయి 277పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్(85), రికీ బుయ్(68), కరణ్ షిండే(55) అర్ధసెంచరీలతో రాణించారు. కెప్టెన్ హనుమ విహారి(21), వికెట్ కీపర్ గిరినాథ్(3) నిరాశపరిచారు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి షిండేతోపాటు కెవి శశికాంత్(4) క్రీజ్‌లో ఉన్నారు. సాయి కిషోర్‌కు రెండు, సందీప్, అజిత్, విజయ్‌కు తలా ఒక్కో వికెట్ దక్కాయి. తొలి మ్యాచ్‌లో ఆంధ్రజట్టు 9 వికెట్ల తేడాతో ముంబయి చేతిలో ఓడిన సంగతి తెలిసిందే.

ముంబయి తొలిరోజే 457పరుగులు

ముంబయితో జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో హైదరాబాద్ బౌలర్లు చేతెలెత్తేశారు. దీంతో ముంబయి జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి 3 వికెట్లు నష్టపోయి 457పరుగులు చేసింది. ఓపెనర్ పృథ్వీ షా(19) నిరాశపరిచినా.. యశస్వి జైస్వాల్(162) భారీ శతకంతో రాణించారు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(90), కెప్టెన్ అజింక్యా రహానే(139నాటౌట్) కూడా చెలరేగడంతో ముంబయి భారీస్కోర్ దిశగా పయనించింది. శశాంక్‌కు రెండు వికెట్లు లభించాయి.

60ఏళ్లలో తొలిసారి

పాక్ గడ్డపై ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్

మూడోటెస్ట్‌లో 8వికెట్ల తేడాతో గెలుపు

కరాచీ: మూడోటెస్ట్‌లోనూ ఇంగ్లండ్ టెస్టు 8వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించి 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. దీంతో ఇంగ్లండ్ జట్టు 60ఏళ్ల తర్వాత పాకిస్తాన్ గడ్డపై క్లీన్‌స్వీప్ చేసింది. 167పరుగుల లక్ష్యంలో భాగంగా ఓవర్‌నైట్ స్కోర్ 2 వికెట్ల నష్టానికి 112 పరుగులతో మంగళవారం ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ జట్టు 28.1ఓవర్లలో 2వికెట్లు కోల్పోయి 170పరుగులు చేసి గెలిచింది. డక్కెట్(82), బెన్ స్టోక్స్(35) ఇంగ్లండ్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ బౌలర్లు అబ్రార్ అహ్మద్ చివరి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు మాత్రమే పడగొట్టాగలిగాడు. కరాచీలో విజయంతో 2022లో ఆడిన మొత్తం 10టెస్టుల్లో ఇంగ్లండ్‌కు 9వ విజయం. ప్లేయర్ ఆఫ్ మ్యాచ్, సిరీస్ బ్రూక్‌కు లభించాయి.

శివాలెత్తిన గార్డినర్, గ్రేస్

ఐదో టి20లో 54పరుగులతో గెలుపు

సిరీస్ 4-1తో ఆసీస్ కైవసం

ముంబయి: ఐదో టి20లోనూ ఆస్ట్రేలియా మహిళలజట్టు గెలిచి సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన చివరి టి20లో ఆస్ట్రేలియా జట్టు 54పరుగుల తేడాతో భారత మహిళలజట్టును ఓడించింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 196పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాపార్డర్ నిరాశపరచడంతో ఆసీస్ జట్టు 67పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో గార్డినర్(66), హర్రీస్(64) మరో వికెట్ పడకుండా ఆడి జట్టు భారీస్కోర్‌కు దోహదపడ్డారు. అంజలి, దీప్తి, షెఫాలీ, వైద్యకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో ఇండియా మహిళలు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 142పరుగులే చేసి ఆలౌటైంది. దీప్తి శర్మ(53) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించింది. గ్రాహమ్‌కు నాలుగు, గార్డినర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గార్డినర్‌కు లభించింది. రెండో టి20లో టీమిండియా సూపర్ ఓవర్లో ఆస్ట్రేలియాను ఓడించిన సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68